www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI

సోమవారం | 10-6-2024 | పేజీలు: 10+8 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 22 సంచిక (Issue) : 53 | కరీంనగర్

శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మరుతువు, జ్యేష్ఠమాసం, శుక్లపక్షం; తిథి: చవితి సా. 4.15 తదుపరి పంచమి; నక్షత్రం: పుష్యమి రా. 9.40 తదుపరి ఆశ్లేష; వర్జ్యం: తే.ఉ.6.28; దుర్ముహూర్తం: మ.12.40-1.32, మ.3.16-4.09; అమృతఘడియలు: మ.2.54-4.36; రాహుకాలం: ఉ.7.30-9.00; సూర్యోదయం: 5.44; సూర్యాస్తమయం: 6.45

Karimnagar | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

39 Years of Excellence | Infinity Learn by Sri Chaitanya

తెలుగు రాష్ట్రాలు గర్వించేలా... తెలుగు విద్యార్థి గర్వపడేలా...

IIT JEE ADVANCED ఫలితాల్లో శ్రీచైతన్య హైదరాబాద్ విద్యార్థుల విశ్వరూపం

(మాదాపూర్, కూకట్‌పల్లి, దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్‌లు)

ALL-INDIA ALL CATEGORY BELOW 10 RANKS

- ఆలిండియా 1 RANK — BIBASWAN BISWAS* H.T. NO: 245058146 (SC)
- ఆలిండియా 3 RANK — SALLURI VIVEK H.T. NO: 246133127 (SC)
- ఆలిండియా 4 RANK — VASANTA SRIRAJ H.T. NO: 246162238 (ST)
- ఆలిండియా 5 RANK — HIMANSHU THALOR* H.T. NO: 242050438 (OBC)
- ఆలిండియా 6 RANK — RAJDEEP MISHRA* H.T. NO: 241016176
- ఆలిండియా 8 RANK — P V S D SAI MOHITH H.T. NO: 246008172 (EWS)
- ఆలిండియా 9 RANK — M E VENKATA PARTHIV H.T. NO: 246162250 (EWS)
- ఆలిండియా 10 RANK — A S S D B SIDHVIK SUHAS H.T. NO: 246119101

ఆలిండియా ఓపెన్ కేటగిరిలో శ్రీచైతన్య సాధించిన టాప్ 1000లోపు 203 ర్యాంకులు

106 RANK ADITYA ADHANA | 112 RANK CHELLURI CHAKRADHAR | 120 RANK VAIDIK | 122 RANK POTTA NISWANTH | 123 RANK SREEKANTH M | 124 RANK AYUSH GANGAL | 125 RANK MANOJ SOHAN GAJULA | 135 RANK ANVESH SUBHAM PRADHAN | 142 RANK MEDIKONDURI AARYAN SRIRAM | 145 RANK KRISHNA AGRAWAL | 149 RANK VISHARAD SRIVASTAVA

150 RANK AKASH KUMAR | 152 RANK ARYAN GUPTA | 154 RANK BATCHU ADWAITH | 156 RANK AARUSH | 160 RANK ARCHIT RAHUL PATIL | 164 RANK ABHINAV V | 165 RANK MARADANA SAI SIVA LOCHAN | 167 RANK DORISALA SRINIVASA REDDY | 169 RANK KASAVAJJALA SAI SHREYAS | 172 RANK P NIKHIL CHANDRA | 175 RANK PALAGIRI SATHISH REDDY

178 RANK KRISH JAIN | 180 RANK SOHAM DANGE | 181 RANK YALAMARTHI SATYA SRI NEELESH | 183 RANK GADE V S S R K TEJAS REDDY | 185 RANK REDDI ANIL | 192 RANK MAVURU JASWITH | 204 RANK GUNTAKANTI SAI GOUTHAM | 206 RANK INAPAKURTI RAJESH | 207 RANK AIKLAVYAVEER SINGH RANA | 210 RANK GAUTHAM TATHANDA | 213 RANK T SAI DHEERAJ

214 RANK AKARSH RAJ SAHAY | 215 RANK YENDIKATLA TAGORE RAVINDRA SREE | 219 RANK SHREYAS ASTHANA | 223 RANK GURRAM HARI CHAITANYA | 224 RANK ARMAN SINGHAL | 227 RANK KUMARAKALVA PRABHAKAR REDDY | 228 RANK RACHIT AHUJA | 233 RANK KONDREDDY SAI HANEESH REDDY | 235 RANK MUDDA MANIKANTA PRUTHVI RAJ | 238 RANK JULAPELLY HANIKAR RAO | 242 RANK AVTANSH GARGYA

244 RANK SIDDU CHANDRA TEJA | 248 RANK INESH AGGARWAL | 249 RANK SALLURI VIVEK | 252 RANK GOLLA LEKHA HARSHAA | 253 RANK DESU G V N S ARYA CHARAN | 259 RANK PALAKSH GOYAL | 260 RANK DIVYAANSH PANKAJ NARKHEDE | 264 RANK ARNAV GARG | 274 RANK KODALI RAMANA GOPAL | 275 RANK SIDDHANT AGRAWAL | 283 RANK DHRUV GAUD

297 RANK SHREYAS BALLATIGI | 299 RANK ADITHYA A | 304 RANK SHUBHRADEEP PAUL | 308 RANK KUNTIMADDI HARI HARA TEJA | 311 RANK MD KHAJA GHOUSE MOHIUDDIN | 318 RANK SRUTARSHI TRIPATHI | 326 RANK DHANUKONDA SRINIDHI | 333 RANK MURARI GANESH SAI | 334 RANK GUNDA GNANESH | 339 RANK YASH VASHISHT | 353 RANK SIKHAKOLLI GURU SAI TEJA

355 RANK VENNELA NITHEESH KUMAR | 369 RANK YASHDEEP SINGH | 379 RANK ALAPATI PURNA PRITAM REDDY | 384 RANK TUSHAR | 393 RANK POLAMARASETTY KARUNYA | 395 RANK KESHAV NAVANDAR | 399 RANK ANNEPU SATWIK | 401 RANK RAMANATHI SRI HARINATH | 402 RANK KOTHA HARDHIK REDDY | 405 RANK BETHI PRIYESH REDDY | 406 RANK THORAT ARNAV GORAKSHNATH

410 RANK AVVARU YASASVI | 420 RANK ANNAREDDY VENKATA TANISH REDDY | 421 RANK SANVI JAIN | 431 RANK AILONI SAHASRANSH REDDY | 435 RANK GURNOOR SOHAL | 436 RANK RAMIREDDYGARI SURENDHAR REDDY | 440 RANK KUSUKUNTLA VISHAL REDDY | 454 RANK THAMATAM JAYADEV REDDY | 465 RANK ANJAN SINGLA | 467 RANK SHUBHAJEET DAS | 470 RANK KRISH NARSARIA

481 RANK ANURAG KISHOR PATIL | 484 RANK PRABHNOOR | 494 RANK VASANTA SRIRAJ | 495 RANK VISHRUT GURRALA | 508 RANK KANJULA SUMANTH REDDY | 509 RANK DEVESH MARYA | 519 RANK SATHVIK PRABHU | 522 RANK SANNAPUREDDY RAHUL REDDY | 525 RANK RAHUL RAO | 544 RANK NIKET GARG | 551 RANK KESHAV KAUSHIK

556 RANK LUKKA AKSHARA | 573 RANK SUVIT VISHWAKARMA | 579 RANK PANCHANENI ASHWIN RAO | 591 RANK SHOURYA AGARWAL | 599 RANK PULIGADDA SUHAS | 600 RANK GOLLAPALLI SURYA VENKATA MANIDEEP | 604 RANK CHIRUVELLA GAGAN CHANDRA SAI RAM | 617 RANK BOREDDY SRI SAI ABHINAV REDDY | 620 RANK LAKSHIT JAIN | 645 RANK SRINIVAS REDDY GUNTAKA | 647 RANK ADITYAVARDHAN SRIVASTAVA

658 RANK KAKUMANU DHANUSH | 662 RANK RACHIT TUSHARBHAI JANI | 670 RANK DASARI UPENDRA | 671 RANK KARTIK GOYAL | 685 RANK PEDAPROLU LAKSHMI KUSHAL | 690 RANK KOLLI SURYA SHASHANK | 693 RANK THOTA DHEERAJESWAR | 694 RANK MARISETTI SAI CHARAN | 696 RANK ISTESAM AHMED | 704 RANK MUTHYAPU MANVIK | 708 RANK CHESTA JAIN

712 RANK YERRAMAGARI RAM CHARAN GOUD | 713 RANK BOOSARAJU SACHIN | 714 RANK JALAGAM SAI RISHITH | 716 RANK SUJAL SATISH MOTAGI | 720 RANK THIRAPATI PRUDHVI REDDY | 724 RANK LAKSHAY KUMAR | 725 RANK BUGADA ROOPANSHA | 729 RANK KANAKALA JASWANTH KUMAR | 740 RANK PRIYAL PATEL | 764 RANK ADISH GUPTA | 767 RANK NANNAPANENI HARSHA KIRAN

772 RANK NITHISH B | 779 RANK BUDDA TANMAY | 780 RANK MOYYA HARSHA VARDHAN | 784 RANK AYUSH RAI | 787 RANK GOLLA SHRIRAM | 792 RANK KALLU VENKATA PRASUN | 795 RANK AARON JASON BAPTIST | 802 RANK KOLLI KARNAKAR REDDY | 803 RANK RAMALINGAM NAIDU ALLU | 804 RANK NEELA PRATHIK KUMAR | 807 RANK GOVINDU SIDHARTHA REDDY

808 RANK DHRUV MUNDRA | 809 RANK SAGARIKA SINHA | 813 RANK MOHAMMAD ASAD UR RAHMAN NISAR | 836 RANK ADITYA GARG | 838 RANK SWAMINATH SHIJU | 839 RANK PAKALA TARUN REDDY | 844 RANK ERANKI VENKATA JHANANI | 845 RANK VADDAMANU AAKASH AADHITHYA | 846 RANK PUNEETH NETTEM | 852 RANK KONCHADA HARSHITH SUBUDHI | 873 RANK CHALLARAPU ABHIRAM

874 RANK RISHABH PARWAL | 879 RANK KORADA JAYAVARDHAN | 880 RANK PATURI HEMANTH SAI | 891 RANK DHAIRYA GOYAL | 898 RANK M B THEJESSHWAR | 899 RANK VINAYAK CHANDRA SRIVASTAVA | 909 RANK LEKHYA PILLARIKUPPAM | 926 RANK RATTANDEEP SINGH PUAR | 928 RANK PENUGONDA VENKATA SRINIVAS | 929 RANK HARI SAI SRI TEJA DIKSHITH | 935 RANK PONNAGANTI PAVAN KUMAR

944 RANK KARRI VENKATA KARRENNA VYBHAV | 945 RANK RAMAGIRI SATHWIK | 973 RANK MUTHU S | 976 RANK NALLA NANDAN SANTOSH | 997 RANK NIHAR CHOUHAN | 998 RANK LAKKIREDDY DIXIT REDDY | 999 RANK TELAGAMSETTY MANIKANTA SAI | 1000 RANK PEMMASANI SRINAADD

Congratulations

"T & C apply | Note: Any inadvertent error published in this advertisement could be brought to our notice | Note: The information is as per students feedback | *DLP / AITS

IIT-JEE MAIN & ADVANCED LONGTERM 2025

క్లాసులు 15 జూన్ 2024 నుండి ప్రారంభం

ADMISSIONS OPEN

HYDERABAD
- BOYS RESIDENTIAL - 91000 65899 / 91774 22235, 87126 00768 / 87126 00769
- GIRLS RESIDENTIAL - 91770 46533 / 91000 91871, 89779 05063 / 89779 05064
- DAY SCHOLARS - 99486 76603 / 98661 08338

ALL INDIA / STATE RANKS	JEE MAIN-2024	JEE ADV-2024	AP EAPCET	TS EAPCET
<=2500	100%	100%	80%	80%
<=5000	100%	100%	60%	60%
<=10000	75%	75%	30%	30%
<=20000	50%	50%	20%	20%
SC/ST/PW BEST RANKERS	60%	60%		

*Best of one is taken into Consideration

Scan QR code for WEBSITE

ADMISSIONS OPEN
Knowledge Hub
NEET | IIT JEE | FOUNDATION
COACHING CENTRES
www.srichaitanyaknowledgehub.com

- KUKATPALLY : 91774 44352
- AMEERPET : 95151 11054
- KONDAPUR : 95151 11428
- VISAKHAPATNAM : 91774 44307
- DILSUKHNAGAR : 91774 44326
- HIMAYATNAGAR : 91774 44341
- TRIMULGHERRY : 91774 44837

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

సోమవారం | 10-6-2024 | పేజీలు: 10+8 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 22 సంచిక (Issue) : 53 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మరుతువు, జ్యేష్ఠమాసం, శుక్లపక్షం; తిథి: చవితి సా. 4.15 తదుపరి పంచమి; నక్షత్రం: పుష్యమి రా. 9.40 తదుపరి ఆశ్లేష; వర్జ్యం: తే.ఉ.6.28; దుర్ముహూర్తం: మ.12.40-1.32, మ.3.16-4.08; అమృతఘడియలు: మ.2.54-4.36; రాహుకాలం: ఉ.7.30-9.00; సూర్యోదయం: 5.44; సూర్యాస్తమయం: 6.45 | కరీంనగర్

Karimnagar | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

ఆలయ అభివృద్ధిపై సమావేశం

ఏసీసీ, జూన్ 9: పాత మంచిర్యాల ఊరు కట్టడి జాతర మిగులు నిధులతో పోచమ్మ ఆలయ అభివృద్ధి పనులు చేపట్టినట్లు గ్రామ పెద్దలు తెలి పారు. ఆదివారం గ్రామ పోచమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో వారు మాట్లాడుతూ రూ.80 వేల మిగులు నిధులతో ఆలయ అభి వృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఈ నెల 13న పాత మంచిర్యాలలోని కొండ పోచమయ్య ఆలయ వార్షికోత్సవ జాతర నిర్వహిస్తున్నట్లు తెలి పారు. ప్రజలు బోనాలతో పాల్గొనాలని కోరారు. తూముల నరేష్, బొలిశెట్టి కిషన్, మల్లయ్య, వెంకటేష్, వెంకట్రామయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

పాఠశాలలో వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి

దండేపల్లి, జూన్ 9: కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాలల విద్యార్థుల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తోందని ఏఐసీసీ ఆదివాసి విభాగం నేషనల్ జాయింట్ కోఆర్డినేటర్ కోట్నాక్ తిరుపతి అన్నారు. ఆల్లీపూర్‌లో పాఠశాల అభివృద్ధి పనులకు స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాల దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మంచి విద్యను అందించేందుకు ప్రభుత్వం సౌకర్యాలకు కోట్లాది రూపాయలు కేటాయిస్తోందన్నారు. మాజీ సర్పంచు కొత్తపల్లి రాజయ్య, నాయకులు చిరంజీవి, నర్సయ్య, శ్రీనివాస్, యుగేందర్, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.



ఎట్టకేలకు..

ప్రారంభమైన టీచర్ల పదోన్నతులు, బదిలీలు

- మూడేండ్లలోపు సర్వీసు ఉన్న వారికి బదిలీల నుంచి మినహాయింపు
- 2010కి ముందు నియామకమైన ఎస్‌జీటీలకు టెట్ నుంచి మినహాయింపు
- 12న ఎస్ఏ ప్రమోషన్ అర్హుల తుది జాబితా
- 17న ఎస్జీటీల ఖాళీల ప్రకటన
- ఈనెల 22లోగా పూర్తికానున్న కార్యాచరణ

ఏసీసీ, జూన్ 9: ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ ఎట్టకేలకు ప్రారంభమైంది. సెప్టెంబరులో అప్పటి ప్రభుత్వం టీచర్ల ప్రమోషన్లు, బదిలీల కార్యాచరణ చేపట్టగా స్కూల్ అసిస్టెంట్ కేడర్ నుంచి పీజీహెచ్ఎం ప్రమోషన్‌లు, పీజీ హెచ్ఎం కేడర్ నుంచి పీజీ హెచ్ఎం ట్రాన్స్‌ఫర్‌లు, స్కూల్ అసిస్టెంట్ నుంచి స్కూల్ అసిస్టెంట్‌కు ట్రాన్స్‌ఫర్‌ల ప్రక్రియ పూర్తయ్యింది. తర్వాత దశలో చేపట్టాల్సిన సెకండరీ గ్రేడ్ టీచర్ నుంచి స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్‌లు, సెకండరీ గ్రేడ్ టీచర్ స్థాయి నుంచి సెకండరీ గ్రేడ్ టీచర్ బదిలీలు హైకోర్టు ఆదేశాలతో అర్ధాంతరంగా నిలిచిపోయాయి. కొందరు ఎస్జీటీలు టీచర్ ఎలిజిబులిటి టెస్టు ఉత్తీర్ణులైన వారికి స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్ కల్పించాలని హైకోర్టును ఆశ్రయించారు. ఆ కేసుకు సంబంధించి ఇటీవల హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు 2010 కంటే ముం దు నియామకమైన ఎస్జీటీలకు టెట్ అర్హతతో సం బంధం లేకుండానే ప్రమోషన్ కల్పించనున్నారు. వారితో పాటు గ్రేడ్ 2 లాంగ్వేజ్ పండిత్‌లకు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లకు స్కూల్ అసిస్టెంట్ హోదా కల్పించనున్నారు. గ్రేడ్ 1 లాంగ్వేజ్ పండిత్, తెలుగు, హిందీ పోస్టులను గతంలోనే స్కూల్ అసిస్టెంట్ స్థాయి పోస్టులుగా మార్చారు. ప్రస్తుతం చేపడుతున్న బదిలీలు, ప్రమోషన్‌లలో మూడు సంవత్సరాల కంటే తక్కువ పదవీ విరమణ వయస్సున్న టీచర్లు ప్రమోషన్ పొందినప్పటికీ ట్రాన్స్‌ఫర్‌ల నుంచి మినహాయింపు కల్పిస్తున్నారు. ప్రాథమిక పాఠశాల హెడ్‌మాస్టర్‌గా ప్రమోషన్ పొందే వారికి ఇంటర్మీడియట్‌తో పాటు డిప్లొమా ఇన్ ఎడ్యుకేషన్ లేదా తత్సమాన విద్యార్హత ఉండాలని నిర్ణయించారు.

సెకండరీ గ్రేడ్ టీచర్ల ట్రాన్స్‌ఫర్‌లు

సెకండరీ గ్రేడ్ టీచర్ హోదాలో ఉన్న గ్రేడ్ 2 లాంగ్వేజ్ పండిట్లు, పీఈటీలు అందరు స్కూల్ అసిస్టెంట్‌లుగా ప్రమోషన్ పొందనున్నారు. వారితో పాటు ఎస్జీటీలలో అర్హులైన సీనియర్లు కూడా స్కూల్ అసిస్టెంట్‌లుగా ప్రమోషన్ పొందుతారు. అప్పుడు ఎస్జీటీలలో ఏర్పడిన ఖాళీల వివరాలను ఈ నెల 17న ప్రకటించనున్నారు. ఖాళీలలో ట్రాన్స్‌ఫర్‌ల కోసం ఎస్జీటీలకు ఈ నెల 18 నుంచి 20 వరకు వెబ్ ఆప్షన్‌ల నమోదుకు అవకాశం కల్పిస్తారు. ఈనెల 22 లోగా ప్రమోషన్‌లు, ట్రాన్స్‌ఫర్‌ల కార్యాచరణ పూర్తి చేయనున్నారు.

స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్‌కు అర్హుల జాబితా ప్రకటించనున్న డీఈవో

స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్‌లకు అర్హులైన సెకండరీ గ్రేడ్ టీచర్, గ్రేడ్ 2 లాంగ్వేజ్ పండిత్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ల జాబితాను డీఈవో ప్రకటించనున్నారు. ఈ జాబితాలో ఎవరైనా అర్హులకు స్థానం దక్కకపోయినా, అనర్హులకు చోటు దక్కినా ఏమైన అభ్యంతరాలుంటే ఈ నెల 10,11 తేదీల్లోగా సరైన ఆధారాలతో డీఈవోకు ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదులను పరిశీలించి అవసరం అయితే సీనియార్టీ జాబితాలో ఈనెల 12న మార్పులు చేసి అర్హులైన జాబితాను ప్రకటిస్తారు. ఈ నెల 13 నుంచి 16 వరకు ప్రమోషన్‌లు పొందే ఉపాధ్యాయులు వెబ్ ఆప్షన్‌ల ద్వారా ప్రాధాన్యతలు నమోదు చేయాల్సి ఉంటుంది. ఉపాధ్యాయులు ఇచ్చిన ప్రాధాన్యతను అనుసరించి వారు కోరుకునే వాటిలో ఏదో ఒక చోట పోస్టింగ్ వస్తుంది. ప్రస్తుతం చేపడుతున్న ప్రమోషన్‌లు, ట్రాన్స్‌ఫర్‌లు జిల్లా యూనిట్‌గా పరిగణలోకి తీసుకుని చేపడుతున్నవే అయినందున బదిలీలు జిల్లా పరిధిలో మాత్రమే జరుగుతాయి.

పారదర్శకంగా చేపడుతున్నాం : డీఈవో యాదయ్య



జిల్లాలో ప్రమోషన్‌లు, ట్రాన్స్‌ఫర్‌ల ప్రక్రియను పారదర్శకంగా చేపడుతున్నాం. ఎలాంటి అపోహలకు తావు లేకుండా ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రక్రియను పూర్తి చేస్తాం. ప్రమోషన్‌లకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలుంటే గడువులోగా ఆధారాలతో ఫిర్యాదు చేస్తే పరిశీలించి పరిష్కరిస్తాం.

కళాకారుడు పోచంకు ఘన స్వాగతం



పోచంకు స్వాగతం పలుకుతున్న కళాకారులు, నాయకులు

ఏసీసీ, జూన్ 9: లైవ్ పెయింటింగ్ కళాకారుడు ఏల్పుల పోచంకు మంచిర్యాల రైల్వేస్టేషన్‌లో ఆదివారం కళాకారులు ఘనంగా స్వాగతం పలికారు. పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించారు. చెన్నూరుకు చెందిన పోచం 2015 నుంచి దేశ వ్యాప్తంగా లైవ్ పెయింటింగ్స్ గీస్తూ దేశంలోని సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా తన కళను చాటుతూ కళాయాత్ర చేపట్టారు. ఈ నెల 7న కన్యాకుమారిలో యాత్ర ముగిసింది. కన్యాకుమారిలోని వివేకానంద రాక్ మెమోరియల్‌లో కళాయాత్ర ముగింపు ఉత్సవాన్ని పూర్తి చేసుకుని ఆదివారం మంచిర్యాలకు చేరుకున్న సందర్భంగా రైల్వేస్టేషన్‌లో జిల్లాకు చెందిన ప్రముఖులు, కళాకారులు స్వాగతం పలికారు. వారు మాట్లాడుతూ పోచం తన లైవ్ పెయింటింగ్‌ల ద్వారా లిమ్కా బుక్ ఆఫ్ ఇండియాలో స్థానం సంపాదించారన్నారు. దేశ వ్యాప్తంగా 30,700 కిలోమీటర్లు ప్రయాణించి 20 వేల లైవ్ పెయింటింగ్స్ వేశాడన్నారు. డోలక్ కళాకారుడు సమ్మయ్య, కిరణ్, కమలాకర్, రాజుయాదవ్, ప్రభాకర్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

యథావిధిగా ప్రజావాణి

మంచిర్యాల కలెక్టరేట్, జూన్ 9: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో తాత్కాలికంగా నిలిపివేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 10 నుంచి యథావిధిగా నిర్వహిస్తామని కలెక్టర్ బదావత్ సంతోష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులు తమ దరఖాస్తులను అందజేయవచ్చని తెలిపారు.

నడకతో ఆరోగ్యం



వాకర్స్‌తో డాక్టర్ రవివర్మ

బెల్లంపల్లి, జూన్ 9: నడకతో ఆరోగ్యంగా ఉండవచ్చని మానసిక వైద్య నిపుణులు డాక్టర్ రవివర్మ అన్నారు. ఆదివారం తిలక్ మైదానంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించి ఆరోగ్య సలహాలు అందించారు. ఆయన మాట్లాడుతూ నడక ఎంతో ఆరోగ్యకరమైందన్నారు. రోజు ఉదయం, సాయంత్రం వాకింగ్ చేయాలని సూచించారు. అలాగే మంచి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. వాకర్స్ సభ్యులు రాజన్న, రామన్న, నాగేష్‌కుమార్, జయరాంయాదవ్, రాజ్‌కుమార్, రాజు, రవి, నగేష్, అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుడికి చేయూత



కార్తీక్‌కు వీల్‌చైర్‌ను అందజేస్తున్న ట్రస్టు సభ్యులు

కాసిపేట, జూన్ 9: మండలంలోని దుబ్బ గూడెంకు చెందిన దివ్యాంగుడు ఓరం కార్తీ క్‌కు కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల నియోజక వర్గ కోఆర్డినేటర్ వేము లక్ష్మణ వీల్‌చైర్‌ను అందజేశారు. ఆయన మాట్లాడుతూ కార్తీక్‌కు కొన్నేండ్ల క్రితం రోడ్డు ప్రమాదంలో కాళ్లు పోగొట్టుకున్నాడు. దీంతో కొక్కి రాల రఘుపతిరావు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో వీల్‌చైర్‌ను అందజేశా మన్నారు. ట్రస్టు ఆధ్వర్యంలో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. ట్రస్టు సభ్యుడు సత్తార్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాకేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్టీయూ ఆవిర్భావ దినోత్సవం

మంచిర్యాల కలెక్టరేట్, జూన్ 9: జిల్లా కేంద్రంలోని రాష్ట్రోపాధ్యాయ సంఘం భవన్‌లో సంఘం 78వ ఆవిర్భావ వేడుకలను ఆదివారం నిర్వహించి జెండా ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వర్లు, శంకర్‌గౌడ్‌లు మాట్లాడుతూ ప్రభుత్వం బదిలీలు, పదోన్నతులు షెడ్యూలు ప్రకారం పారదర్శకంగా చేపట్టాలని, పెండింగ్ బిల్లులు, డీఏలను చెల్లించాలని కోరారు. భీంరావు, వెంకటేశ్వర్లు, మల్లేష్, సుమన్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

రామకృష్ణాపూర్, జూన్ 9: రామకృష్ణాపూర్ జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో 1990-91 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. 34 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు జిల్లా పరిషత్ బాలికల పాఠశాలకు చేరుకున్నారు. ర్యాలీగా ఏజోన్, సూపర్‌బజార్ మీదుగా సింగరేణి ఆర్కే సీఓఏ క్లబ్‌కు చేరుకొన్నారు. ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉల్లాసంగా గడిపారు.

చెన్నూరు: 1993-94 చెన్నూరులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థులు అపూర్వ సమ్మేళనాన్ని నిర్వహించారు. సంతోషిమాత ఫంక్షన్‌హాలులో ఉత్సాహంగా గడిపారు. ఉపాధ్యాయులు జనార్దన్, సత్యనారాయణ, రామయ్య, కృష్ణమూర్తిలను సన్మానించారు. పూర్వ విద్యార్థులు చెన్నూరు మాజీ సర్పంచు సాదనబోయిన కృష్ణ, మసూద్, రవీందర్, విలాస్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు కరాటే నేర్చుకోవాలి

రామకృష్ణాపూర్, జూన్ 9: ఆత్మరక్షణకు కరాటే నేర్చుకోవాలని డీఎస్పీ రఘునాథ్ చౌహాన్ అన్నారు. ఆదివారం రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియంలో నిర్వహించిన సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమాన్ని మంచిర్యాల మైత్రి యోగ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఆరెంజ్, ఎల్లో, గ్రీన్ బెల్ట్ పొందిన వారికి డీఎస్పీ చేతుల మీదుగా సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్యార్థినులు కరాటే నేర్చుకోవాలన్నారు. మాస్టర్ శ్రీనివాస్, సతీష్ రామ్, తల్లితండ్రులు, పాల్గొన్నారు.

మధునపోచమ్మ ఆలయంలో దుకాణాల వేలం

చెన్నూరు, జూన్ 9: మధన పోచమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం 11 గంటలకు వేలం పాట నిర్వహిస్తున్నామని ఈవో రవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యేడాది జూలై నుం చి జూన్ 2025 వరకు టెండర్ గడువు ఉంటుందన్నారు. కొబ్బరి కాయలు పూజా సామాగ్రి, ఆట వస్తువులు విక్రయించేందుకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాల్గొనే వారు రూ.50 వేల డిపాజిట్ చెల్లించి పాల్గొనాలన్నారు.

ప్రశాంతంగా గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష



పరీక్ష కేంద్రం వద్ద భద్రతను పరిశీలిస్తున్న సీపీ శ్రీనివాస్, పరీక్ష హాల్ పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

ఏసీసీ/మంచిర్యాల కలెక్టరేట్, జూన్ 9: జిల్లాలో గ్రూప్ 1 సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. జిల్లా వ్యాప్తంగా 27 పరీక్ష కేంద్రాల్లో 9,384 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 7,443 మంది హాజరయ్యారు. 1941 మంది గైర్హాజరయ్యారు. మొత్తం అభ్యర్థుల్లో హాజరైన వారు 79.31 శాతం. ఉదయం 9 గంటల నుంచే అభ్యర్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించారు. 10 గంటల తర్వాత నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమ తించలేదు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష కొనసాగింది. 9.30 గంటల నుంచి బయోమెట్రిక్ అటెండెన్స్ తీసుకున్నారు. అభ్య ర్థులు ఎలక్ట్రానిక్ పరికరాలు, వాచ్‌లు, మొబైల్ ఫోన్‌లు వెంట తీసుకువెళ్లడానికి అనుమతించలేదు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు మెటల్ డిటెక్టర్‌తో అభ్య ర్థులను తనిఖీ చేసి కేంద్రంలోకి అనుమతించారు. జిల్లా కేంద్రంలోని ప్రతిభ జూనియర్ కళాశాల, మిమ్స్ ప్లే స్కూల్, ఆర్‌బీహెచ్‌వీ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను కలెక్టర్ బదావత్ సంతోష్ సందర్శించారు. కలెక్టర్ మాట్లాడుతూ నిబంధనల మేరకు అధికారులు సమన్వయంతో పకడ్బందీగా పరీక్ష నిర్వహించామన్నారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచామన్నారు. రామగుండం సీపీ శ్రీనివాస్ జిల్లా కేంద్రంలోని ఆర్‌బీహెచ్‌వీ, జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. సీపీ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు పకడ్బందీగా బందోబస్తు నిర్వహించారన్నారు. పరీక్షల అనంతరం ఆన్సర్ షీట్‌లను ఎస్కార్టుతో స్ట్రాంగ్ రూంకు తరలించామన్నారు.



పరీక్ష కేంద్రం వద్ద అభ్యర్థులను తనిఖీ చేస్తున్న సిబ్బంది

సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరు కావాలి

ఏసీసీ, జూన్ 9: జిల్లాలోని భాషా పండితులు, పీఈటీ లు సోమ, మంగళవారాల్లో నిర్వహించనున్న సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరుకావాలని డీఈవో యాదయ్య ఆది వారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్వీసు రిజిష్టర్, అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు గెజిటెడ్ ఆఫీసర్ అటెస్టేషన్ చేసిన ఒక సెట్ జిరాక్స్ కాపీలతో జిల్లా సైన్స్ కేంద్రంలో ఉదయం 10.30 గంటలకు హాజరు కావాలని కోరారు. హాజరుకాని వారికి మరో అవకాశం ఉండదన్నారు.

సదస్సును విజయవంతం చేయాలి

మంచిర్యాల కలెక్టరేట్, జూన్ 9: జిల్లా కేంద్రంలో జూలై 7న జరిగే కుల వివక్ష జిల్లా సదస్సును జయప్రదం చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాజేశం పేర్కొన్నారు. ఆదివారం చార్వాక ట్రస్టు హాలులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటాలు చేపడుతామన్నారు. గ్రామ, మండల కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజలు, దళితులు, మేధావులు సదస్సును విజయవంతం చేయాలన్నారు.రాజేశం, నానయ్య, రాములు,కుమార్ పాల్గొన్నారు.

నేడు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

భీమారం, జూన్ 9 : భీమారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద సోమవారం సాయంత్రం 4 గంటలకు కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి పంపిణీ చేస్తారని తహసీల్దార్ సదానందం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

బీజేపీ నాయకుల సంబురాలు



దండేపల్లి బస్టాండ్ వద్ద సంబరాలు, చెన్నూరులో బైక్ ర్యాలీ

దండేపల్లి, జూన్ 9: దేశ ప్రధానిగా మూడోసారి నరేంద్రమోదీ ప్రమాణ స్వీకారం చేయడంపై ఆదివారం రాత్రి దండేపల్లిలో బీజేపీ శ్రేణులు సంబురాలు నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీగా వచ్చి ప్రధాన రహదారిపై బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. పార్టీ మండల అధ్యక్షుడు గోపతి రాజయ్య, గుండ ప్రభాకర్, సురేందర్, రవిగౌడ్, శ్రీనివాస్, సురేష్, పత్తిపాక సంతోష్, కార్తీక్, మల్లేష్, పాల్గొన్నారు.

చెన్నూరు: దేశ ప్రధానిగా నరేంద్రమోదీ ప్రమాణ స్వీకారం సందర్భంగా పట్టణంలో బీజేపీ నా యకులు సంబరాలు జరుపుకు న్నారు. అయ్యప్ప ఆలయం నుం చి పట్టణ పుర వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహిస్తూ బాణాసం చా పేల్చుతూ ర్యాలీ కొనసాగిం చారు. ప్రతాప మారుతి హను మాన్ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్ పై మోదీ ప్రసంగాన్ని వీక్షించారు. నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్, జాడి తిరుపతి, లక్ష్మీనారాయణరెడ్డి, శ్రీనివాస్, నర్సయ్య పాల్గొన్నారు.

హాజీపూర్: ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా బీజేపీ నాయకులు గుడిపేటలోని గోవిందా క్షేత్రంలో వేంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాని మోదీ ఆయురారోగ్యాలతో ఉండాలని, దేశాన్ని మరింత అభివృద్ధి చేయాలని కోరారు. గడ్డం స్వామిరెడ్డి, వెంకటరమణరావు, అశ్విన్‌రెడ్డి, మడిపెల్లి సత్యనారాయణ, ప్రశాంత్, మల్లేష్, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ముగిసిన బ్యాడ్మింటన్ టోర్నమెంట్

ఏసీసీ, జూన్ 9: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీ లను ఉమ్మడి జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నుంచి ఆదివా రం వరకు పట్టణంలోని గ్రీన్ సిటీ మాస్టర్స్ బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడి యంలో నిర్వహించారు. ఫైనల్ పోటీల్లో అండర్ 11 బాయ్స్ సింగిల్స్ విభా గంలో విన్నర్‌గా శరవన్నన్, అండర్ 13 విభాగంలో మన్విత్, రన్నర్‌గా శర్వానంద్, అండర్ 16 విభాగంలో విన్నర్‌గా మన్విత్, రన్నర్‌గా ఈశ్వర్ ప్రసాద్, డబుల్స్ విభాగంలో విన్నర్‌గా బన్నీ, షన్ను, రన్నర్‌లుగా ధనుష్, ఈశ్వర్ ప్రసాద్, అండర్ 17 బాయ్స్ సింగిల్స్ విభాగంలో విన్న ర్‌గా ఆదిత్య, రన్నర్‌గా రాము, డబుల్స్ విభాగంలో విన్నర్‌లుగా ఆకాష్, లక్ష్మణ్, రన్నర్‌లుగా రుత్విక్, నెహమ్య, మెన్స్ సింగిల్స్ విభాగంలో విన్న ర్‌గా రాజేష్, రన్నర్‌గా ఆదిత్య, వుమెన్స్ సింగిల్స్ విభాగంలో విన్నర్‌గా శ్రీవల్లి, రన్నర్‌గా అనన్యలు నిలిచారు. విజేతలకు ఎస్టీపీపీ డిప్యూటీ జీఎం పంతుల, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పుల్లూరి సుధా కర్, సభ్యులు సత్యపాల్‌రెడ్డి, రమేష్‌రెడ్డిలు బహుమతులు అందించారు.

జేఈఈ అడ్వాన్స్‌లో విద్యార్థుల ప్రతిభ

బెల్లంపల్లి, జూన్ 9: జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ (సీవోఈ) విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారు. కళాశాల నుంచి హాజరైన 9 మంది విద్యార్థుల్లో నలుగురు క్వాలిఫై అయ్యారు. ఆడె నవనీత్ 1171, దుర్గం చర ణితేజ్ 2778, వెలుతురు అఖిల్ 3679, రాంటెంకి శివ 7476లు ర్యాంకులు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఐనాల సైదులు తెలిపారు. విద్యార్థులను ఎమ్మె ల్యే గడ్డం వినోద్ ఫోన్‌లో అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, అధ్యాపకులు శ్రీరామవర్మ, కిరణ్, లక్ష్మీనారాయణ, రమేష్, రవీందర్, శోభ, వామన్, రవిలు అభినందించారు. ప్రిన్సిపాల్ ఐనాల సైదులును మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రాంచందర్ సన్మానించారు.

జన్నారం: మండల కేంద్రానికి చెందిన భుక్య విజయ్‌రాజ్ జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో ఆలిండియాలో 210 ర్యాంకు సాధించాడు. 10వ తర గతి మండలంలో చదువుకుని ఇంటర్ హైద్రాబాద్‌లోని నారాయణ కళాశా లలో పూర్తి చేశాడు. జేఈఈ ఫలితాల్లో మంచి ర్యాంకు సాధించడంతో కుటుంబీకులు, స్థానికులు అభినందించారు.



ఆడె నవనీత్, దుర్గం చరణ్‌తేజ్, వెలుతురు అఖిల్, రాంటెంకి శివ, విజయ్‌రాజ్

అనారోగ్యంతో తండ్రి మృతి

తలకొరివి పెట్టిన కూతురు



తాండూర్, జూన్ 9 : కొడుకులు లేని తండ్రికి కూతురే అన్నీ తానై తలకొరివి పెట్టింది. మండలంలోని ఐబీకి చెందిన తాటిపా బుల రవి (48) ఐబీ కేంద్రంలో వాచ్ రిపేర్ సెంటర్ నిర్వహించే వాడు. కొంత కాలంగా కిడ్నీ, ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతు న్నాడు. హైద్రాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చేర్పించగా పరిస్థితి విష మించి ఆదివారం ఉదయం మృతిచెందాడు. మృతుడు రవికి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. కొడుకులు లేకపోవడంతో పెద్ద కూతురు కావ్య తలకొరివి పెట్టింది.

రామోజీరావు మరణం తీరని లోటు

ఏసీసీ, జూన్ 9 : రామోజీరావు మరణం తీరని లోటని జిల్లా సాహితీ సంరక్షణ సమితి సభ్యులు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు పాఠశాలలు రామోజీరావు సంతాప సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ రామోజీరావు పత్రిక, సినిమా, టీవీ రంగాలతో పాటు సాహితీ రంగాల అభివృద్ధికి కృషి చేశారన్నారు. కార్యక్రమంలో వామన్‌రావు, పట్వర్ధన్, ముత్యబోయిన మలయశ్రీ, అల్లాడి శ్రీనివాస్, భూపతి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కాసిపేట, జూన్ 9 : కాసిపేట ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఈనాడు పత్రిక యజమాని రామోజీరావు చిత్రపటానికి ప్రెస్‌క్లబ్ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు నజీర్, సభ్యులు రవిరాజ్, మోతీరాం తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో వృద్ధుడి మృతి

ఏసీసీ, జూన్ 9: మంచిర్యాల పట్టణంలోని ఓవర్ బ్రిడ్జి వద్ద అనారోగ్యంతో అక్కల తిరుపతి (62) అనే వృద్ధుడు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. చింతపల్లికి చెందిన తిరుపతి మంచిర్యాలలో వాచ్‌మన్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం ఓవర్ బ్రిడ్జి వైపు నడుచుకుంటూ రోడ్డు పక్కన అనారోగ్యంతో మృతిచెందాడు. మృతుడి సోదరుడు శంకర య్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నెత్తురోడిన రహదారులు

- వనపర్తి, సంగారెడ్డి, భూపాలపల్లి జిల్లాల్లో ప్రమాదాలు
- ఏడుగురి మృతి, మరో ఏడుగురికి తీవ్ర గాయాలు

పెబ్బేరు/ సదాశివపేట/ కృష్ణకాలనీ, జూన్ 9: రాష్ట్రంలో ఆదివారం రహదారులు నెత్తురోడాయి. వనపర్తి, సంగారెడ్డి, భూపాలపల్లి జిల్లాల్లో జరిగిన మూడు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఏడుగురు మృతి చెందగా, మరో ఏడుగురు తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. గుజరాత్‌కు చెందిన జైన సాధువులు విజ్ఞాన్ ప్రజ్ఞ మహరాజ్, ప్రియాంకర్ రాజ్, భగవాన్‌భాయ్, హేమల్ ప్రవీణ్‌షా, పునీత్ మహరాజ్ మత ప్రచారం నిమిత్తం కాలినడకన బయలుదేరి శనివారం రాత్రి వనపర్తి జిల్లా రంగాపురం గ్రామంలో బసచేశారు. తిరిగి ఆదివారం తెల్లవారుజామున బయలుదేరిన వారిని రంగాపురం శివారులో హైదరాబాద్ వైపు నుంచి కర్నూల్ వెళ్తున్న డీసీఎం ఢీకొట్టింది. ప్రమాదంలో భగవాన్‌భాయ్(36), హేమల్ ప్రవీణ్‌షా (32) అక్కడికక్కడే మృతి చెందగా, విజ్ఞాన్ ప్రజ్ఞ మహరాజ్, పునీత్ మహరాజ్, ప్రియాంకర్ రాజ్ తీవ్రంగా గాయపడటంతో ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పునీత్ మహరాజ్(50) మృతి చెందారు. మిగిలిన ఇద్దరినీ మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంగారెడ్డి జిల్లాలో జరిగిన మరో రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మరణించగా, నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. కర్ణాటక రాష్ట్రం బీజాపూర్ జిల్లా ఉన్నాల్ గ్రామానికి చెందిన దంపతులు హజీ షాబాజ్ కుటుంబంతో కారులో ఆదివారం హైదరాబాద్ నుంచి బీజాపూర్‌కు బయలుదేరారు. ఈ క్రమంలో సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం నందికంది గ్రామ సమీపంలో మహారాష్ట్రకు చెందిన ఓ ఆయిల్ ట్యాంకర్ అతివేగంగా వారి కారును ఢీకొట్టింది. అదే సమయంలో జహీరాబాద్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న తమిళనాడుకు చెందిన ఓ ఆయిల్ ట్యాంకర్ కూడా బలంగా కారును ఢీకొట్టింది. ఈ ఘటనలో రెండు లారీల మధ్యన కారు ఇరుక్కుని నుజ్జునుజ్జయ్యింది. ఈ ప్రమాదంలో షాబాజ్ భార్య నస్రీన్ బేగం(35), మహారాష్ట్రలోని ముంబైకి చెందిన ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్ మృత్యుంజయ్ దూబే(45) అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన హజీ షాబాజ్, అతడి కుమారులు జునైద్, అబ్దుల్లాతో పాటు, మరో లారీ డ్రైవర్‌ను ఆసుపత్రికి తరలించారు. ఘటనలో భూపాలపల్లి జిల్లాలో ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందగా, ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. భూపాలపల్లి జిల్లా కమలాపూర్‌కు చెందిన రేగళ్ల నరేశ్(38), రేగళ్ల ప్రమోద్ (24), రేగళ్ల సిద్దు పని నిమిత్తం ఒకే బైక్‌పై బయలుదేరారు. ఈ క్రమంలో మేడారం నుంచి భూపాలపల్లికి వెళ్తున్న కారు అదుపుతప్పి కమలాపూర్ వద్ద వీరి బైక్‌ను ఢీ కొట్టింది. దీంతో ప్రమోద్ మృతి చెందగా.. సిద్దుకు తీవ్ర గాయాలయ్యాయి. అతడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.


సంగారెడ్డి జిల్లాలో జరిగిన ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

విజయవాడ-హైదరాబాద్ హైవేపై దోపిడీ

- కారులో నిద్రిస్తున్న వారిపై దుండగుల దాడి
- ఆపై రూ.3 లక్షల విలువైన ఆభరణాల చోరీ
- నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి వద్ద ఘటన

చిట్యాల రూరల్, జూన్ 9: నల్లగొండ జిల్లా చిట్యాల మండల పరిధిలోని విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారుజామున దారిదోపిడీ జరిగింది. సుదీర్ఘ ప్రయాణంతో అలసిపోయిన దంపతులు హైవే పక్కన బస్‌బే మార్గంలో కారులో విశ్రాంతి తీసుకుంటుండగా దొంగలు ఈ దారుణానికి పాల్పడ్డారు. ఏపీలోని తూర్పుగోదావరి జిల్లా అమలాపురం మండలం తోట్లపాలెం గ్రామానికి చెందిన పంచాక్షరి-అఖిల దంపతులు. వీరికి ఏడాదిన్నర కుమారుడు దేవాంశ్ ఉన్నాడు. పంచాక్షరికి సోదరి శ్రుతి ఉంది. పంచాక్షరి హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ సంస్థలో, శ్రుతి మరో సంస్థలో ఉద్యోగం చేస్తున్నారు. శనివారం తోట్లపాలెం నుంచి పంచాక్షరి-అఖిల దంపతులు, వారి కుమారుడు దేవాంశ్, శ్రుతి కలిసి కారులో శనివారం హైదరాబాద్‌కు బయలుదేరారు. విజయవాడ-హైదరాబాద్ హైవేలోని నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తికి వచ్చేసరికి కారు నడుపుతున్న పంచాక్షరి అలసిపోయాడు. నిద్ర వస్తుండటంతో ఆదివారం వేకువజామున 2.30 గంటలకు కారును సర్వీస్ రోడ్డులోని బస్‌బేలో ఓ ట్రాలీ వెనుక వాహనాన్ని నిలిపాడు. కార్ డోర్‌లాక్ వేసి లోపల నిద్రించారు. సుమారు 3.45 గంటల ప్రాంతంలో ఇద్దరు దొంగలు ముఖం కనబడకుండా వస్త్రాలు కట్టుకుని పెద్దబండరాయితో కారు ముందుభాగంలోని కుడి, ఎడమవైపు అద్దాలను ధ్వంసం చేశారు. ముందుసీట్లలో నిద్రిస్తున్న పంచాక్షరిని, శ్రుతిని కారులోంచి బయటకు లాగి రాళ్లతో దాడి చేసి గాయపరిచారు. పంచాక్షరి వేలికి ఉన్న 10 గ్రాముల బంగారు ఉంగరం, శ్రుతి మెడలోని 10 గ్రాముల బంగారు గొలుసు, అఖిల మెడలోని 3 తులాల బంగారు పుస్తెల తాడును లాక్కొని సమీపంలోని తోటలోకి పారిపోయారు. దుండగుల దాడిలో గాయపడిన పంచాక్షరి, శ్రుతిలను గమనించిన ఓ వ్యాన్ డ్రైవర్ తన వాహనాన్ని ఆపి.. వారిని చౌటుప్పల్‌లోని ప్రభుత్వాస్పత్రికి, అక్కడి నుంచి నార్కట్‌పల్లి కామినేని ఆస్పత్రికి తీసుకెళ్లాడు. కాగా, దోపిడీ జరిగిన ప్రాంతాన్ని నల్లగొండ ఎస్పీ చందనాదీప్తి ఆదివారం పరిశీలించారు.

అమరావతిలో మొదలైన పనులు

200 పొక్లెయిన్లతో జంగిల్ క్లియరెన్స్.. పిచ్చి మొక్కలు తొలగింపు

- రహదారుల బాగు పనులు షురూ
- ఆగిపోయిన నిర్మాణాలు ప్రారంభం
- రాజధానిలో సీఎస్ సుడిగాలి పర్యటన

తుళ్లూరు, జూన్ 9: గత ఐదేళ్లుగా తీవ్ర నిర్లక్ష్యానికి గురైన ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో మళ్లీ నిర్మాణ పనులు ఊపందుకున్నాయి. కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు అమరావతిలో నిలిచిపోయిన వివిధ భవన నిర్మాణ పనులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదివారం పరిశీలించారు. రాజధాని ప్రాంతంలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. ముందుగా రాజధాని ప్రాంతానికి గతంలో భూమి పూజ జరిగిన ఉద్ధండరాయునిపాలెంలోని సీఆర్‌డీఏ ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించారు. రాయపూడి రెవెన్యూలో నిర్మాణం పూర్తికావచ్చిన సీఆర్డీఏ రీజినల్ కార్యాలయాన్ని, అఖిల భారత సర్వీసు అధికారుల నివాసం సముదాయ భవనాలను, ఎమ్మెల్యేల క్వార్టర్లు, ఏపీ ఎన్జీవో నివాస భవనాల సముదాయాలను.. హైకోర్టు తదితర ప్రాంతాలను సీఎస్ పరిశీలించారు. శాశ్వత సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు భవనాల ఫౌండేషన్ వరకు వచ్చి ఆగిపోయిన ప్రాంతాల్లో పర్యటించారు. రాజధాని ప్రాంతం చిట్టడవిలా మారి ఉండడంతో తొలుత పెద్దఎత్తున జంగిల్ క్లియరెన్స్ పనులకు ఆదేశించారు. 200 పొక్లెయిన్లు చిట్టడవిగా ఉన్న ప్రాంతాలను శుభ్రం చేసే పనిలో నిమగ్నమయ్యాయి. పిచ్చిమొక్కలు తొలగిస్తున్నారు. రోడ్లు బాగు చేయడంతోపాటు గతంలో జరిగిన నిర్మాణాల వద్ద మళ్లీ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా, జంగిల్ క్లియరెన్స్ పనులు వెంటనే పూర్తిచేయాలని సీఎస్ నీరబ్ కుమార్ సూచించారు. రాజధానిలో అన్నిచోట్లా వీధి లైట్లు వెలగాలని సీఆర్డీయే అధికారులను ఆదేశించారు. ఈ నెల 12న సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో సీఎస్ అమరావతి పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. సీఎస్‌తో పాటు సీఆర్డీఏ కమిషనర్ వివేక్, అదనపు కమిషనర్, సీఆర్డీఏ ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా సీఎస్ విలేకరులతో మాట్లాడారు. రాజధాని ప్రాంతంలో యుద్ధప్రాతిపదికన పనులు చేయడానికి 25 ప్రదేశాలను గుర్తించామని చెప్పారు. రాజధాని రైతుల వార్షిక కౌలును త్వరలోనే అందజేస్తామని చెప్పారు. రాజధానిలో చంద్రబాబు అప్పగించిన పనులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని, రోడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. రైతుల ప్లాట్లలో అభివృద్ధి పనులు ముమ్మరం చేస్తామని ప్రకటించారు. రేయింబవళ్లు జేసీబీ యంత్రాలు జంగిల్ క్లియరెన్స్ పనులలో నిమగ్నమయ్యాయని, ఇప్పటికే 80 యంత్రాలు పనులు చేస్తున్నాయని తెలిపారు. నిర్మాణంలో వినియోగించి తుప్పుపట్టిన ఇనుము విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి తగిన చర్యలు తీసుకుంటామని సీఎస్ పేర్కొన్నారు.


రాజధాని అమరావతిలో పర్యటించిన ఏపీ సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్

చకచకా పనులు

- చంద్రబాబు ప్రమాణ స్వీకార ఏర్పాట్లు పరిశీలించిన సీఎస్, డీజీపీ

గన్నవరం, జూన్ 9: ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. ఈ నెల 12వ తేదీన కృష్ణాజిల్లా గన్నవరం మండలం కేసరపల్లిలో నిర్వహించే ప్రమాణ స్వీకార కార్యక్రమం కోసం 17 ఎకరాల విస్తీర్ణంలో సీనియర్ అధికారులు, టీడీపీ నేతల పర్యవేక్షణలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ పనులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) నీరబ్ కుమార్ ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తదితరులు ఆదివారం పరిశీలించారు. 60 మంది కూర్చునే విధంగా 80 అడుగుల వెడల్పు, 60 అడుగుల పొడవు, 8 అడుగల ఎత్తులో స్టేజీని నిర్మిస్తున్నారు. వీవీఐపీలు, వీఐపీలు, ప్రజల కోసం 800 అడుగుల పొడవు, 420 అడుగుల వెడల్పు ఉన్న జర్మన్ హ్యాంగర్స్ ఏర్పాటు చేస్తున్నారు. ప్రధాని మోదీతోపాటు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఇతర ప్రముఖులు వస్తుండటంతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో బాలింత మృతి!

- వైద్యుల నిర్లక్ష్యం వల్లేనని ఆందోళన
- రూ.8 లక్షల పరిహారంతో రాజీ!

గద్వాల క్రైం, జూన్ 9: కాన్పు కోసం వచ్చిన ఓ గర్భిణి అనుమానాస్పద స్థితిలో ఆస్పత్రిలో చనిపోయింది. అయితే, డాక్టర్ల నిర్లక్ష్యం వల్లే ఆమె చనిపోయిందని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. బాధిత కుటుంబం తెలిపిన వివరాల ప్రకారం.. జోగుళాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం కొండపల్లి గ్రామానికి చెందిన శివలీల(19)కు గత ఏడాది అదే మండలంలోని కుర్వపల్లికి చెందిన రాజుతో వివాహమైంది. నిండు చూలాలు అయిన శివలీలను ఈనెల 5న కాన్పు కోసం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. గర్భంలోని బిడ్డ హృదయస్పందన సక్రమంగా లేదని, వెంటనే సిజేరియన్ చేయాలని వైద్యులు సూచించారు. మరుసటి రోజు సిజేరియన్ చేయగా శివలీలకు మగ శిశువు జన్మించాడు. అయితే ప్రసవం అయిన వెంటనే బాలింత కోమాలోకి వెళ్లింది. దాంతో ఆమెను ఆస్పత్రి సిబ్బంది కర్నూల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. శనివారం అర్ధరాత్రి బాలింత మృతి చెందిందని కర్నూల్ ఆస్పత్రి వైద్యులు తెలిపారు. అయితే శివలీల అంతకుముందే చనిపోయిందని, అయినా వైద్యులు దాచిపెట్టారని ఆమె బంధువులు ఆరోపించారు. వైద్యుల నిర్లక్ష్యమే శివలీల చనిపోయిందని గద్వాలలోని ప్రైవేట్ ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. అయితే కుర్వపల్లికి చెందిన ఓ నాయకుడు బాధిత కుటుంబానికి రూ.8లక్షల పరిహారం ఇచ్చేలా మాట్లాడి పంచాయితీ తెంచినట్లు తెలిసింది.

జూరాలకు 3,830 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

అమరచింత, జూన్ 9: జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాల పరిధిలోని జూరాల ప్రాజెక్టుకు ఎగువ నుంచి భారీగా వరద వచ్చి చేరుతోంది. ఆదివారం జూరాల ప్రాజెక్టుకు 3,830 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చింది. జూరాల ప్రాజెక్టులో గత వారం 3.744 టీఎంసీల నీరు నిల్వ ఉండగా, ప్రస్తుతం నీటి నిల్వ 4.618 టీఎంసీలకు చేరింది. ఎగువన భారీ వర్షాలు కురుస్తుండటంతో రెండు రోజులుగా జూరాలకు ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో ఎక్కువగా ఉంటోంది. ప్రాజెక్టు బ్యాక్ వాటర్ నుంచి సత్యసాయి పంప్ హౌస్‌ల ద్వారా సాగునీటి సరఫరా, ఇతర అవసరాలకు 149 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు.

సారీ తమ్ముడు చచ్చిపోతున్నా..

- భార్య వివాహేతర సంబంధం
- మనోవేదనతో భర్త ఆత్మహత్య
- చనిపోయే ముందు సెల్ఫీ వీడియో

హుజూర్‌నగర్, జూన్ 9: "అరె తమ్ముడు, నా పిల్లలను మంచిగా చూసుకోరా. చెల్లి స్వప్న.. నేను చచ్చిపోతున్నా! మన కుటుంబాల్లో ఇలాంటి వాళ్లు ఉండొద్దు. ఎంతకైనా పోరాడు, వదలొద్దు". అంటూ భార్య వ్యవహారంతో విసుగుచెందిన ఓ భర్త ఆత్మహత్యకు ముందు సెల్ఫీ వీడియోలో వెళ్లగక్కిన ఆవేదన ఇది. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తన భార్య మరో వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకోవడం, వద్దని వారించినా వినకపోవడంతో విసుగెత్తిన భర్త బలవన్మరణానికి పాల్పడ్డాడు. హుజూర్‌నగర్‌కు చెందిన చిట్టిప్రోలు రంజిత్(35) వృత్తిరీత్యా ఫొటోగ్రాఫర్. మండలంలోని శ్రీనివాసపురం గ్రామానికి చెందిన మహిళను 14 ఏళ్ల కిందట ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. స్థానికంగా సీతారాంనగర్ కాలనీలో రంజిత్ కుటుంబం అద్దె ఇంట్లో నివాసం ఉంటోంది. తన భార్య ఒక హోటల్ యజమాని కుమారుడితో వివాహేతర సంబంధం నెరుపుతున్నట్లు రంజిత్‌కు తెలిసింది. ఈ విషయమై భార్యాభర్తల మధ్య తరచూ ఘర్షణ జరిగేది. ఈ క్రమంలో కొద్దిరోజుల క్రితం రంజిత్ భార్య ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. దీంతో మనస్తాపానికి గురైన రంజిత్ తన పిల్లలను తీస్కోని మఠంపల్లిలోని చెల్లెలి ఇంటికి వెళ్లాడు. శుక్రవారం హుజూర్‌నగర్‌కు తిరిగొచ్చిన రంజిత్ ఇంట్లో ఉరివేసుకున్నాడు. అంతకు ముందే సెల్ఫీ వీడియోలో తన చావబోతున్నానని, అందుకు భార్య తీరు కారణమని, తన పిల్లలను బాగా చూసుకోవాలని తమ్ముడు, చెల్లెల్ని వేడుకున్నాడు. శనివారం సాయంత్రం రంజిత్ ఇంటి నుంచి దుర్వాసన వస్తుండటంతో పక్కింటి వారు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించారు. రంజిత్ తల్లి పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ ముత్తయ్య తెలిపారు. కాగా రంజిత్ పెట్టుకున్న సెల్ఫీ వీడియో వాట్సాప్ స్టేటస్‌ను అతని మిత్రుడు ఆలస్యంగా గమనించడంతో ఈ వీడియో వ్యవహారం బయటకు వచ్చింది. కాగా, రంజిత్ మృతికి కారణమైన భార్య, హోటల్ యజమాని కుమారుడిని పోలీసులు ఆదివారం అరెస్ట్ చేసి విచారిస్తున్నట్లు సమాచారం. హోటల్ యజమాని కుమారుడు, రంజిత్ భార్యను కేసు నుంచి తప్పించేందుకు కొంతమంది కీలక నేతలు ప్రయత్నాలు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.


రంజిత్(ఫైల్)

టెస్కాబ్‌లో అవిశ్వాసంపై నేటి సమావేశం రద్దు!

హైదరాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు(టెస్కాబ్)లో సోమవారం నిర్వహించాల్సిన అవిశ్వాస తీర్మానంపై సమావేశం రద్దు అయ్యింది. ఇప్పటి వరకు టెస్కాబ్ ఛైర్మన్‌గా కొనసాగిన కొండూరు రవీందర్‌రావు, వైస్ ఛైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డిలపై పాలకవర్గ సభ్యులు ఇటీవల అవిశ్వాస తీర్మానం పెడుతూ నోటీసు ఇచ్చిన విషయం విదితమే. అయితే అవిశ్వాసాన్ని ఎదుర్కోవటం ఇష్టం లేని రవీందర్‌రావు, మహేందర్‌రెడ్డి ఇటీవల తమ ఛైర్మన్, వైస్‌ఛైర్మన్ పదవులకు రాజీనామా చేశారు. దీంతో అవిశ్వాసంపై సమావేశంతో అవసరం లేకుండాపోయింది. అయితే పాలకవర్గాన్ని ఎన్నుకోవటానికి నేడో, రేపో సమావేశం కానున్నారు. మెదక్ జిల్లా డీసీసీబీ ఛైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డిని టెస్కాబ్ ఛైర్మన్‌గా చేయటానికి ముఖ్యమంత్రి, మంత్రివర్గం సుముఖంగా ఉన్నట్లు సమాచారం. అయితే ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిన తర్వాతే ఎన్నిక నిర్వహించనున్నారు. ఒకటి, రెండు రోజుల్లో టెస్కాబ్ పాలకవర్గ ఎన్నికలు లాంఛనంగా జరగనున్నాయి.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

- పొలంలో కరెంటు షాక్‌తో అన్నదాత మృతి

పాపన్నపేట/నార్కట్‌పల్లి, జూన్ 9: ఆర్థిక ఇబ్బందులు తాళలేక పురుగుల మందు తాగిన ఓ రైతు చికిత్స పొందుతూ మృతిచెందాడు. మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధిలోని కొత్తపల్లిలో టప్ప మల్లేశం(38) అనే రైతు కౌలుకు వ్యవసాయం చేస్తున్నాడు. వడగళ్ల వానతో పంట దెబ్బతినడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. రుణభారం పెరిగిపోవడంతో గత నెల 30న కౌలు తీసుకున్న పొలం వద్ద పురుగు మందు తాగాడు. నిమ్స్‌లో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఇక, నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం బెండల్‌పహాడ్‌కు చెందిన యానాల కృష్ణారెడ్డి (58) అనే రైతు విద్యుదాఘాతంతో పొలంలోనే ప్రాణాలు వదిలాడు. కౌలుకు తీసుకున్న పొలంలో ఉన్న బోరు మోటారుకు మరమ్మతులు చేయించి, ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు కరెంటు తీగలు తగిలి విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు.

'హాక్ ఐ' హ్యాకర్ అరెస్టు

- ఢిల్లీలో అదుపులోకి తీసుకున్న పోలీసులు

హైదరాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ పోలీసు శాఖకు చెందిన హాక్ ఐ, టీఎస్ కాప్, ఎస్ఎంఎస్ పోర్టల్ యాప్‌లను హ్యాక్ చేసి డేటా చోరీ చేసిన హ్యాకర్‌ను అరెస్టు చేసినట్లు డీజీపీ రవిగుప్తా తెలిపారు. ఈ నెల 8న ఢిల్లీలో నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. హ్యాకర్ చోరీ వివరాలను databreachforum.st లో పోస్టు చేసి, ఆ డేటాను 150 డాలర్ల (రూ.12,529)కు అమ్మకానికి పెట్టాడని తెలిపారు. ఆసక్తి గలవారు సంప్రదించడానికి టెలిగ్రామ్ ఐడీలు కూడా అందులో ఉంచినట్లు డీజీపీ వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు అధునాతన సాంకేతికతతో ఢిల్లీలో 20ఏళ్ల జతిన్ కుమార్(యూపీకి చెందిన)ను నిందితుడిగా గుర్తించారన్నారు. అతడిని ట్రాన్సిట్ రిమాండ్‌పై హైదరాబాద్‌కు తీసుకురానున్నట్లు వివరించారు. కాగా, హాక్‌ఐ యాప్ డేటాలో మొబైల్ నంబర్, చిరునామా, ఈమెయిల్ ఐడీ వంటి సమాచారమే ఉంటుందని.. డీజీపీ తెలిపారు. వినియోగదారుల వ్యక్తిగత సమాచారం లీక్ కాలేదన్నారు.

సైబర్ బాధితులకు రూ.7.9 కోట్లు రికవరీ చేశాం

- టీజీసీఎస్‌బీ డైరెక్టర్ శిఖాగోయల్

హైదరాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరగాళ్ల చేతిలో ఆర్థికంగా మోసపోయిన బాధితులకు రూ.7.9 కోట్ల సొమ్ము రికవరీ చేసినట్లు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో(టీజీసీఎస్‌బీ) డైరెక్టర్ శిఖాగోయల్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ లీగల్ సర్వీసెస్ అథారిటీ (టీజీఎస్ఎస్‌ఏ), టీజీసీఎస్‌బీ సంయుక్తంగా అన్ని జిల్లాలు, పోలీస్ కమిషనరేట్ల అధికారుల సమన్వయంతో ఈనెల 8న నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్ విజయవంతమైందని ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. టీజీసీఎస్‌బీలో 4,144 కేసులు నమోదు కాగా, జాతీయ లోక్ అదాలత్‌లో 2,973 కేసుల్లో బాధితులకు రూ.7.9 కోట్ల సొమ్మును తిరిగి ఇప్పించగలిగామని వివరించారు. ఈ ఏడాది మార్చిలో నిర్వహించిన లోక్ అదాలత్‌లోనూ 803 కేసులను పరిష్కరించి సైబర్ నేరగాళ్లు కొట్టేసిన రూ.3,66,83,748ను బాధితులకు ఇప్పించినట్లు వెల్లడించారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే 1930 టోల్‌ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

వానాకాలం మొదలైనా పెట్టుబడి సాయమేదీ?

- రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు
- విత్తనాల కొరత రాకుండా చూడటంలో విఫలం: హరీశ్‌రావు

నంగునూరు, జూన్ 9: వానాకాలం మొదలైనా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం అందించడం లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. విత్తనాలకు కొరత లేకుండా చూడటంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లిలో రైతు నాగేంద్రం సాగుచేసిన ఆయిల్ పామ్ మొదటి పంట కోత పనులు ఆదివారం చేపట్టగా.. హరీశ్‌రావు ఆ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి మాట్లాడారు. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందన్నారు. పంట బోనస్ హామీ బోగస్‌లా మారిందని విమర్శించారు. కేవలం సన్న వడ్లకే బోనస్ అనడం మాట తప్పడమేనన్నారు. రాష్ట్రంలో 90శాతం మంది రైతులు దొడ్డు వడ్లనే పండిస్తారన్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలన్నారు. అలాగే, పామాయిల్ దిగుమతిపై తొలగించిన సుంకాన్ని మళ్లీ విధించాలని హరీశ్‌రావు ఈ సందర్భంగా కేంద్రాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయిల్ పామ్ రైతులను ప్రోత్సహించాలన్నారు.


ఆయిల్ పామ్ గెలను పరిశీలిస్తున్న హరీశ్‌రావు



నిండా ముంచేస్తున్న.. 'చిట్' వ్యాపారులు

● మోసపోతున్న సభ్యులు
● కోర్టు నుంచి తెచ్చుకుంటున్న ఐపీ
● నిస్సహాయ స్థితిలో బాధితులు ● బయటికి చెప్పలేని పరిస్థితి
● ఫిర్యాదులు చెద్దామంటే అంతా అనధికారమే

కాగజ్‌నగర్ టౌన్, జూన్ 9: చిట్టీలో చేరి నాలుగు డబ్బులు వేసి పొదుపు చేసుకుందామంటే ఇప్పుడు అసలు డబ్బులకే ఎసరు వచ్చే పరిస్థితి ఏర్పడింది. కాగజ్‌నగర్ పట్టణంలో కొంతమంది.. లైసెన్సులు లేని చిట్టీవ్యాపారుల వద్ద చిట్టీలు వేసి మోసోతున్నారు. చిట్టీ నిర్వాహకుడు చేతులెత్తేస్తే ఏమి చేయాలో తెలియక సభ్యులంతా భయాందోళన చెందున్నారు. వార్డుల్లో ఉన్న పలుకుబడి, కొన్ని సంవత్సరాలుగా చిట్టీలు నడుపుతున్నారన్న నమ్మకం కొద్ది వార్డులోని సభ్యులంతా చిట్టీలో చేరుతున్నారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నప్పటికీ చిట్టీలు ఎత్తుకున్న వారికి సకాలంలో డబ్బులు చెల్లించక పోవటంతో తలకు మించిన భారమవుతుండటంతో లైసెన్సులు లేని చిట్టీ వ్యాపారులు ఏకంగా కోర్టు నుంచి ఐపీ తెచ్చుకుంటున్నారు. సభ్యులందరికి కోర్టు నుంచి నోటీసులు జారీ అవుతున్నాయి. అందరి పేర్లు బయట పడుతుండటంతో చేసేదీ ఏమీ లేక అంతా హైరాన పడుతున్నారు. పట్టణంలో ఇప్పటికే నలుగురు వ్యక్తులు ఐపీ (దివాళా పిటీషన్)లు సమర్పించారు. ఇక అలాగే మరికొంత మంది కూడా ఇదే బాటలు పడుతున్నట్టు తెలియటంతో తమ డబ్బులు తమకు చెల్లించాలని సంబంధితవ్యక్తులపై రుణదాతలు ఒత్తిడి తెస్తున్నారు.



కాగజ్‌నగర్‌లో దాడులు నిర్వహిస్తున్న పోలీసులు (ఫైల్)

కాగజ్‌నగర్‌లో పెరుగుతున్న ఆర్థిక నేరాలు..

కాగజ్‌నగర్ పట్టణంలో ఆర్థిక నేరాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. కాగజ్‌నగర్ పట్టణంలో టీకొట్టు వ్యాపారం చేసే రాజస్థాన్‌కు చెందిన ఓ యువకుడు అందరినీ కొన్ని ఏళ్లుగా మచ్చిక చేసుకొని నమ్మించి ఏకంగా లక్షల్లో డబ్బులు వసూలు చేసి ఇక్కడి నుంచి రాత్రికి రాత్రే ఉడాయించాడు. దీంతో అప్పులిచ్చిన వారంతా తాము మోసపోయామని వాపోయారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే తమ పరువు ఎక్కడ పోతుందోనని అంతా గుట్టుగానే ఉన్నారు.

అలాగే కాగజ్‌నగర్ మున్సిపాల్టీలో ఐకేపీ రుణాల్లో గోల్‌మాల్ జరిగి కోట్ల రూపాయిల స్కాం జరిగినట్టు తేలింది. సదరు మహిళ సంఘం సభ్యురాలు కోర్టును ఆశ్రయించి ఐపీ తెచ్చి చేతులెత్తేసింది. వీరితో పాటు పలువురు వ్యాపారులు కూడా చేసిన అప్పులు తీర్చలేక కూడా కోర్టును ఆశ్రయించి ఐపీ తెచ్చుకోవటం చర్చనీయాంశమైంది. కాగజ్‌నగర్ మార్కెట్‌లో ఓ సీఎస్సీ సెంటర్ నడిపే వ్యక్తి కోట్ల రూపాయల అప్పులు చేసి ఇబ్బందులకు గురికావటంతో తిరిగి చెల్లించలేక ఆత్మహత్యే శరణ్యం అంటూ వీడియో తీసుకొని సోషల్ మీడియాలో వైరల్ చేయడంతో పోలీసులు ఆ వ్యక్తిని కాపాడిన విషయం కూడా ఇటీవల వెలుగు చూసింది.

పోలీసుల సోదాలతో కదిలిన డొంక..

రాష్ట్ర వ్యాప్తంగా మార్చిలో పోలీసులు లైసెన్సులు లేని చిట్టీ వ్యాపారులపై ఏకకాలంలో దాడులు నిర్వహించటంతో ఈ దందా ఇప్పుడు వెలుగు చూసింది. ఒక్కొక్కరి వద్ద లక్షల్లో డబ్బులు చెలామణి అవుతున్నట్టు పోలీసుల విచారణలో తేలింది. చిట్టీలు వేసిన వారు భయాందోళనకు గురికావటంతో చిట్టీల వ్యాపారులు అంతా సర్దిచెప్పే ప్రయత్నాలు చేశారు. అయితే ఇదే అదనుగా కొందరు లైసెన్సులు లేని చిట్టీ వ్యాపారులు కోర్టును ఆశ్రయించి ఐపీలు తెచ్చుకున్నారు. దీంతో సభ్యులందరికీ నోటీసులు వచ్చాయి. చేసేదీ ఏమీ లేక అంతా లోలోనా ఆందోళన పడుతున్నారు. బయటికి చెప్పుకుంటే పరువు పోతుంది.., కోర్టులు, కేసులు ఎందుకని కొంతమంది వదిలేస్తున్నారు. మరికొందరు మాత్రం తమ డబ్బులు తమకు వచ్చేట్టు చూడాలని ప్రయత్నాలు చేస్తున్నారు. పట్టణంలో పేరొందిన వ్యాపారి ఏకంగా రూ.4కోట్ల మేర చిటీలు నడిపి చేతులెత్తేశాడు. ఈ సంఘటన జరిగిన పక్షం రోజుల్లోనే మరోవ్యాపారి ఇదే బాటలోకి వెళ్లటం పట్టణంలో హాట్ టాపిక్‌గా మారింది. ఆరు సంవత్సరాల క్రితం కూడా కాగజ్‌నగర్ బాలాజీనగర్‌కు చెందిన ఓ మహిళ చిట్టీల పేరిట కోట్లు వసూలు చేసింది. అలాగే ఇదే బాలాజీనగర్‌కు మరో మహిళ కోట్ల రూపాయల చిట్టీలు వేసి అందరినీ బురిడీ కొట్టించి ఐపీ పెట్టి హైదరాబాద్‌కు టికానా మార్చింది.

లైసెన్సులు తీసుకోవాల్సిందే..: శంకరయ్య, సీఐ, కాగజ్‌నగర్



లైసెన్సులు లేకుండా చిట్టీ వ్యాపారాలు చేయరాదు. గత నెలలో తాము పట్టణంలో అనధికార చిట్టీ దందా చేసే వారిపై ఏకకాలంలో దాడులు నిర్వహించాం. లైసెన్సులు లేకుండా చిట్టీ వ్యాపారం చేస్తే తప్పకుండా కేసులు నమోదు చేస్తాం. చిట్టీ నిర్వహించి ఎవరైనా మోసగిస్తే ఫిర్యాదు చేయాలి. అలాగే సమాచారం కూడా అందజేస్తే గోప్యంగా ఉంచుతాం.

జేఈఈ అడ్వాన్స్‌లో కెరమెరి విద్యార్థి ప్రతిభ



అనుషల్‌రామ్

కెరమెరి, జూన్ 9: మండలంలోని అనార్‌పల్లి గ్రామానికి చెందిన రాథోడ్ శేషారావు, సవిత దంపతుల కుమారుడు రాథోడ్ అనుషల్‌రామ్ ఇటీవల విడుదలైన ఆల్‌ఇండియా జేఈఈ(అడ్వాన్స్) ఫలితాల్లో ఎస్టీ జాబితాలో 63వ ర్యాంకు సాధించాడు.

బీర్సముండా వర్ధంతి

కెరమెరి, జూన్ 9: మండల కేంద్రంలో ఆదివారం భారత స్వాతంత్ర్య సమరయోధుడు క్రాంతిసూర్యవీర్ భవాన్ బీర్సముండా వర్ధంతిని తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు కోవ విజయ్‌కుమార్, సోను, తుకారాం, షేకు, విశ్వేవ్వర్‌రావు, బాపురావు, భీంరావు తదితరులు పాల్గొన్నారు.

మురికి కాలువలో పడి ఆర్టీసీ డ్రైవర్ మృతి



రాజేశ్వర్(ఫైల్)

ఆసిఫాబాద్, జూన్ 9: పట్టణంలోని బజారువాడికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ రాజేశ్వర్(50) ఆదివారం ప్రమాదవశాత్తు మురికికాలువలో పడి అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం... ఉదయం రోజు మాదిరిలాగానే విధులు నిర్వహించేందుకు ఇంటినుంచి డిపోకు వెళ్తున్న క్రమంలో బజారువాడి సమీపంలోని మురికికాలువలో ప్రమాదవశాత్తు పడిపోయాడు. దీంతోకాలనీవాసులు కాలువలోపడిన రాజేశ్వర్‌ను గుర్తించగా అప్పటికే మృతిచెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రిజర్వేషన్ ఫలాలు అంబేద్కర్ పుణ్యమే



బూర్గుడలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ఆసిఫాబాద్ రూరల్, జూన్ 9: రిజర్వేషన్ ఫలా లు అంబేద్కర్ పుణ్యమేనని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. ఆదివారం బూర్గుడ గ్రామంలో అంబే ద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతిఒక్కరు అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ అలీబీన్ అహ్మద్, డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు, కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గఇన్‌చార్జీ శ్యాంనాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గాదవేణి మల్లేష్, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

చదరంగంతో మేధో శక్తి పెరుగుతుంది

రెబ్బెన, జూన్ 9: చదరంగం ఆటతో మేధోశక్తి పెరుగుతుందని చెస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిరాజ్ ఉర్ రహమాన్ అన్నారు. ఆదివారం రెబ్బెన టీజీజీకేఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉమ్మడిజిల్లా స్థాయి చెస్ టోర్నీలో గెలిచిన వారికి బహుమతులను అందజేశారు.

గెలిచిన విజేతలు..: అండర్-9 విభాగంలో మొదటిలో స్థానంలో దేవాన్స్, ద్వితీయ శ్రీతన్. బాలికవిభాగంలో మొదటిస్థానంలో సహర్ష, ద్వితీయ స్థానంలో తన్విక రాణించారు. అలాగే అండర్-11 విభాగంలో మొదటిలో స్థానంలో భార్గవ్, ద్వితీయ కార్తికేయచారి. బాలికల విభాగంలో మొదటి స్థానం పి మేఘన, ద్వితీయ స్థానం క్రిషిక గెలిచారు. అండర్-13లో మొదటిలో స్థానంలో జాన్సన్, ద్వితీయా బి కౌశిక్, తృతీయ వల్లబ్ రాణించారు. అండర్-15 విభాగంలో మొదటిలో స్థానంలో సాయివర్షిత, ద్వితీయ రుద్రధృవన్, తృతీయ వర్ధన్ సాధించారు. అలాగే ఓపెన్ టు ఆల్‌లో మొదటిస్థానంలో యశ్వంత్, ద్వితీయ స్థానంలో శివకృష్ణ, తృతీయ స్థానంలో నవనీత్ రాణించారు.

రామోజీరావుకు ప్రెస్‌క్లబ్ సభ్యుల నివాళి

కాగజ్‌నగర్, జూన్ 9: ఈనాడు సంస్థల అధినేత రామోజీరావుకు ఆదివారం కాగజ్‌నగర్ ప్రెస్‌క్లబ్‌సభ్యులు నివాళులర్పించారు. స్థానిక బాలభారతిలో ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్ష, కార్యదర్శులు సురేందర్‌రావు, వీటీ చారి మాట్లాడుతూ పత్రికరంగంలో అనూహ్య విప్లం తెచ్చిన ఘనత రామోజీరావుకు దక్కిందన్నారు. సమావేశంలో సంఘ కోశాధికారి షఫీఉల్లా, మధుకర్, గంధం శ్రీనివాస్, అంగల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ శ్రేణుల సంబరాలు

ఆసిఫాబాద్/సిర్పూర్(యు), జూన్ 9: ముచ్చటగా మూడోసారి దేశ ప్రధానిగా నరేంద్రమోదీ ప్రమాణ స్వీకారంచేసిన సందర్భంగా ఆదివారం రాత్రి జిల్లా కేంద్రంలో, సిర్పూర్(యు)లో బీజేపీశ్రేణులు సంబరాలు జరిపాయి. పట్టణంలోని ప్రధానవీధులగుండా విజయోత్సవర్యాలీ నిర్వహించారు. అనంతరం జన్కాపూర్‌లోని కోదండరామలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి అంబేద్కర్, గాంధీచౌక్‌లవద్ద టపాసులు పేల్చి సంబ రాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బీజేపీనాయ కులు అరిగెల నాగేశ్వర్‌రావు, మల్లికార్జున్ యాదవ్ సతీష్‌బాబు, ఖాండ్రేవిశాల్, చంద్రకాంత్, సిర్పూర్ (యు)లో పార్టీమండలఅధ్యక్షుడు గెడంశంభు, మదె వాడ్ అనిల్, సిడంనిరంజన్,తదితరులు పాల్గొన్నారు.



ఆసిఫాబాద్‌లో సంబరాలు జరుపుకుంటున్న బీజేపీ శ్రేణులు

ఆరె కులస్తుల అభివృద్ధికి కృషి చేస్తా



శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న కోనేరు కృష్ణారావు

దహెగాం, జూన్ 9: ఆరె కులస్తుల అభివృద్ధికి కృషి చేస్తానని జడ్పీచైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. ఆదివారం మండలంలోని చిన్నరాస్పెల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆరె సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువుల ఆరాధ్యదైవం శివాజీ అని కొనియాడారు. ఆరెకులస్తుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేస్తానని అన్నారు. అంతకుముందు శివాజీ జెండాను ఆవష్కరించారు అనంతరం ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీలు నానయ్య, సులోచన, ఆరెసంక్షేమసంఘం నాయకులు సత్యనారా యణ, వానుపటేల్, వెంకన్న, రాందాస్, దామోదర్, లచ్చన్న పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో రెండిళ్లు దగ్ధం



అగ్నిప్రమాదంలో దగ్ధమైన ఇల్లు

ఆసిఫాబాద్‌రూరల్, జూన్ 9: మండలంలోని బాబాపూర్ గ్రామంలో శనివారం అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో రెండిళ్లు పూర్తిగా దగ్ధం అయ్యాయి. గ్రామానికి చెందిన కవాల్కర్ లక్ష్మిబాయి ఇంట్లో మొదట గ్యాస్ సిలిండర్ పేలడంతో మంటలు చెలరేగాయి. మంటలు వ్యాప్తి చెంది పక్కనే ఉన్న కవాల్కర్ సురేష్ ఇంటికి మంటలు వ్యాప్తిచెంది రెండిళ్లు పూర్తి దగ్ధం అయ్యాయి. వీరి పక్కనే ఉన్న కవాల్కర్ సాయికి సంబంధించిన వ్యవసాయ సామాగ్రి కూడా అగ్నికి ఆహుతైంది. ప్రమాదవిషయాన్ని తెలుసుకున్న ఫైర్‌సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలు వ్యాప్తిచెందకుండా నిరోదించారు. ఈ ప్రమాదంలో రెండు కుటుంబాలకు చెందిన రూ.10లక్షల ఆస్తినష్టం వాటిల్లినట్లు వారు పేర్కొ న్నారు. బాధితకుటుంబాలను డీసీసీఅధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు, నియోజకవర్గ ఇన్‌చర్జీ శ్యాంనాయక్, మాజీఎంపీపీ బాలేశ్వర్‌గౌడ్, బీసీసంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్, మాలీసంఘం జిల్లా అధ్యక్షుడు శంకర్, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు లోకేష్ పరామర్శించారు.

ఆర్థికసాయం అందజేత: బాధిత కుటుంబాలకు అఖిలగాండ్ల తేలి కుల సంక్షేమ సంఘం నాయకులు నగదు, నిత్యావసర సరకులు అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు హిప్రే సందీప్, షెండె మురళీకృష్ణ, అనంద్‌రావు, ఉద్దవ్, పోచన్న, మారుతి, రవిందర్, ఆకాష్, బిజ్జు పాల్గొన్నారు.

ఎక్స్‌ఆర్మీ సర్వీస్‌మెన్ అసోసియేషన్ సమావేశం

కాగజ్‌నగర్, జూన్ 9: కాగజ్‌నగర్‌లో ఆదివారం ఎక్స్‌ఆర్మీ సర్వీస్‌మెన్ అసోసియేషన్ సమావేశం జరిగింది. ఇటీవల ఆర్మీలో విధులు నిర్వహించుకొని పదవీ విరమణపొంది స్వస్థలం కాగజ్‌నగర్‌కివచ్చిన వారినిఘనంగాసన్మానించారు. అనంతరం భవిష్యత్తులో చేపట్టే కార్యక్రమాలపై తీర్మాణించారు.

ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష

● జిల్లాలో 13కేంద్రాలలో 2258మంది హాజరు ● పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్, అదనపు కలెక్టర్

ఆసిఫాబాద్, జూన్ 9: జిల్లాలో ఆదివారం జరిగిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలోని ఆసిఫాబాద్ రెవెన్యూ డివిజన్ పరిధిలో6, కాగజ్‌నగర్ రెవెన్యూ డివిజన్ పరిధిలో7 పరీక్షాకేంద్రాలు మొత్తం 13కేంద్రాలను ఏర్పాటుచేశారు. జిల్లాలో 2783మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 2258మంది హాజరయ్యారు. ఉయం 9నుంచి10గంటలవరకు పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థులను అనుమతించారు. ఆసిఫాబాద్ పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలురకళాశాల పరీక్షాకేంద్రంలో ఇద్దరు అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి ముందే వచ్చినప్పటికీ పాసుపోర్టు ఫొటోల కోసం బయటికి వెళ్లి ఆలస్యంగా రావడంతో వారిని పరీక్ష కేంద్రంలోనికి అనుమతించక పోవడంతో వెను తిరిగిపోయారు. పరీక్షాకేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు 144 సెక్షన్‌ను విధించారు. పరీక్షా కేంద్రాలను కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపుకలెక్టర్ దీపక్‌తివారి, ఏఎస్పీభాస్కర్‌రావు, డీఎస్పీ సదయ్య, కరుణాకర్ సందర్శించారు.

కాగజ్‌నగర్: గ్రూపు- 1 పరీక్ష ఆదివారం కాగజ్‌నగర్ పట్టణంలో ప్రశాంతంగా జరిగింది. పట్టణంలో ఏడుకేంద్రాల్లో ఈపరీక్షను నిర్వహించారు. ఏఎస్పీ ప్రభాకర్‌రెడ్డి, డీఎస్పీ కరుణాకర్, సీఐ శంకరయ్య, సాదిక్‌పాషా,ఎస్సైలు మహేందర్, మధుకర్ భారీబందోబస్తు నిర్వహించారు.



ఆసిఫాబాద్‌లో గ్రూప్-1 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



కాగజ్‌నగర్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు

వాంకిడి, జూన్ 9: వాంకిడిజడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2088-89సంవత్సరానికి చెందిన విద్యార్థులు ఆదివారం పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోటచేరి గతఅనుభవాలు నెమరువేసుకున్నారు. 35 సంవత్సరాల తరువాత కలుసుకున్న వారంతా ఒకరినొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులను తెలుసుకున్నారు. రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాడు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులు లచ్చారెడ్డి, పీఈటీ ప్రేంకుమార్, రాజారెడ్డి, ఉపాధ్యాయులు విఠల్, షమీ తదితర ఉపాధ్యాయులను సన్మానించారు.

కాగజ్‌నగర్: కాగజ్‌నగర్ బాలభారతి పాఠశాల 1994-95బ్యాచ్‌కు చెందిన ఎస్సెస్సీ విద్యార్థులు ఆదివారం పూర్వవిద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా నాడు పాఠా లు బోధించిన గురువులను సన్మానించారు. అనంతరం చదువుకున్న రోజుల జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈసందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రామలను నిర్వహించారు.

రిలే దీక్షలు ప్రారంభం

బెజ్జూరు, జూన్ 9: మండలకేంద్రంలో ఆదివారం ఆర్ఎంపీ,పీఎంపీ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో రిలేనిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆర్ఎంపీల మండలాధ్యక్షుడు ఇబ్రహీంమాట్లాడుతూ ఉన్నతాధికారులు తనిఖీల పేరిట తమను ఇబ్బందులకు గురిచేస్తుండడంతో 16వరకు వైద్యసేవలు బంద్‌చేసి రిలేనిరాహారదీక్షలో పాల్గొంటామన్నారు. తక్షణం తమపై దాడులను ఆపాలని లేకపోతేఆందోళనలు ఉధృతంచేస్తామని హెచ్చరించారు.దీక్షలకు పెంచికలపేట,సిర్పూర్(టి), దహెగాం మండలాల ఆర్ఎంపీలు మద్దతు తెలిపారు.

భర్త ఇంటి ఎదుట భార్య ఆందోళన

పాలకుర్తి, జూన్ 9: మండలం పరిధిలోని వేమునూర్ గ్రామంలో ఆదివారం భర్త ఇంటి ఎదుట భార్య ఆందోళనకు దిగింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండల కేంద్రానికిచెందిన ముల్కల ప్రమీల కరీంనగర్ అపోలోఆసుపత్రిలో 2012లో నర్సుగా పనిచేస్తున్న సమయంలో పెద్దపల్లిజిల్లా పాలకుర్తిమండలం వేమునూర్ గ్రామానికిచెందిన బట్టు విద్యాసాగర్‌తో పరిచయం ఏర్పడింది. పరిచయం ప్రేమగా మారి ఇద్దరు 2018మే15న మంచిర్యాలజిల్లా బెల్లంపల్లి పట్టణంలోని శివాలయంలో పెళ్లి చేసుకున్నారు. వీరికినాలుగున్నర సంవత్సరాల పాప ఉన్నది. తనను శారీర కంగా వాడుకొని కూతురు పుట్టిన తరువాత ముఖంచాటేసి తప్పించుకు తిరుగుతున్నాడని ప్రమీల ఆరోపించింది. తనకు తనబిడ్డకు న్యాయం జరిగే వరకు ఆందోళన విరమించనని ప్రమీలతెలిపింది. సమాచారం తెలుసుకున్న బసంత్ నగర్ఎస్ఐస్వామి సిబ్బందిని పంపించి అందోళనకారులకు కౌన్సెలింగ్ ఇప్పించారు.

పోచమ్మకు ప్రత్యేక పూజలు

ఆసిఫాబాద్‌రూరల్, జూన్ 9: మండలంలోని బూర్గుడ గ్రామంలోని బీసీకాలనీపోచమ్మ ఆలయంలో ఆదివారం ఎంపీపీ మల్లికార్జున్, జడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావు ప్రత్యేకపూజలు చేశారు. వర్షాలు కురిసి పంటలుసమృద్ధిగా పండాలని పోచమ్మకు మొక్కులు చెల్లించారు. అనంతరం ఆలయంలో నిర్మించిన బోర్ బావిని ప్రారంభించారు. కార్యక్రమంలో పెంటయ్య, సత్యనారాయణ, ప్రసాద్‌గౌడ్, శివ,ఐలవేణి సంతోష్, శ్రీనివాస్,శంకర్, లింగమూర్తి,గ్రామస్థులున్నారు.

నకిలీ విత్తనాలకు చెక్

● జిల్లా వ్యాప్తంగా తనిఖీలు
● టాస్క్‌ఫోర్స్ బృందాలతో నిరంతర నిఘా
● విత్తన విక్రయ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు




తనిఖీ చేస్తున్న వ్యవసాయ అధికారి

వాంకిడి, జూన్ 9: వానాకాలం సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో నకిలీవిత్తనాలకు చెక్ పెట్టేందుకు అధికారులు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నారు. జిల్లా అధికారులతో కలెక్టర్, ఎస్పీ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తూ ఎప్పటికప్పుడు నకిలీ విత్తనాల చలామణిపై ఆరా తీస్తున్నారు. జిల్లాలో పత్తి సాగు అధికంగా ఉంటుంది. సుమారు 3.5లక్షల ఎకరాలకు పైగా పత్తిని సాగు చేస్తున్నారు. ప్రతియేటా నకిలీ విత్తనాలు రైతులకు అంటగడుతున్న పరిస్థితి జిల్లాలో నెలకొంది. దీనిని అరికట్టేందుకు అధికారులు ఎన్ని ప్రణాళికలు సిద్ధం చేసినా రైతులను బురిడి కొట్టించడంలో నకిలీవిత్తనాల విక్రయదారులు విజయం సాధిస్తున్నారు. ఇతరరాష్ట్రాల నుంచి నాసిరకం విత్తనాలు తీసుకువచ్చి రైతులకు అంటగడుతున్నారు. అయితే ఈఏడాది దీన్నిపూర్తిగా అరికట్టేందుకు జిల్లా కలెక్టర్ వ్యవసాయ, పోలీస్ అధికారులతో కలిసి ప్రణాళికబద్ధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ప్రతిరోజు గ్రామాల్లో రైతులకుఅవగాహనకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

● **రైతులు జాగ్రత్తగా ఉండాలి**
- మిలింద్‌కుమార్, ఏవో, వాంకిడి



ప్రభుత్వ లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలి. విత్తనాలు కొనుగోలు చేసిన తరువాత రసీదుతీసుకోవాలి. బిల్లుపై విక్రయదారు పేరు, కేంద్రం, రాష్ట్ర అమ్మకపు పన్ను నంబర్, రైతు, గ్రామం పేరు, విక్రయదారు సంతకం, తేదీలు, రకంపేరు, ఉన్నాయో లేదో సరిచూసుకోవాలి. విత్తనాలు కొనుగోలు చేసిన బిల్లులను పంటకాలం పూర్తయ్యేంత వరకు భద్రపర్చుకోవాలి.



35శాతం లాభాల వాటా కోసం డిమాండ్

మందమర్రిటౌన్, జూన్ 9: సింగరేణి ఉద్యోగులకు 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లాభాలవాటా 35శాతం చెల్లించాలని కార్మిక సంఘాలన్నీ డిమాండ్ చేస్తున్నాయి. ఇప్పటికే సింగరేణి ప్రతిపక్ష సంఘమైన ఐఎన్‌టీయూసీ, గుర్తింపు సంఘంమైన ఏఐటీయూసీతోపాటు సీఐటీయూ, హెచ్ఎంఎస్‌లు డిమాండ్ చేస్తున్నాయి. రెండు రోజుల క్రితం ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ సింగరేణి సీఎండీ బలరాంను కలిసి వినతి పత్రం అందించారు. ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు సీతారామయ్య సైతం 35శాతం లాభాల వాటా చెల్లించాలని సీఎండీని కలిసేందుకు సిద్ధమవుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 32శాతం లాభాల వాటా చెల్లించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం 35శాతం చెల్లించాలని కార్మికులు కోరుతున్నారు. జూన్ చివరివారంలో లాభాలవాటా ప్రకటించాలని కార్మికసంఘాల నాయకులు కోరుతున్నారు. ఈ సందర్భంగా సింగరేణి యాజమాన్యం 35శాతం లాభాలవాటా చెల్లించేలా తమ అగ్రనాయకత్వం యాజమాన్యంపై ఒత్తిడి తెస్తుందని ఐఎన్‌టీయూసీ బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య తెలిపారు.

గుర్తింపు సంఘానికి గుర్తింపు పత్రం ఇచ్చేదెప్పుడు?

మందమర్రిటౌన్, జూన్ 9: సింగరేణిలో కార్మిక గుర్తింపుసంఘంగా గెలిచిన ఏఐటీయూసీకి ఆర్ఎల్‌సీ కార్మికగుర్తింపుసంఘం పత్రాన్ని ఇవ్వకుండా యాజమాన్యం జాప్యం చేస్తోందని ఆ యూనియన్ నాయకులు ఆరోపిస్తున్నారు. ఎందుకు జాప్యం చేస్తున్నారో అర్థం కావడం లేదని పేర్కొంటున్నారు. గుర్తింపుపత్రం ఇచ్చేవరకు అన్ని యూనియన్‌లను సమావేశాలకు ఆహ్వానించాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి. గుర్తింపుపత్రం ఇవ్వడానికి యాజమాన్యం, ఆర్ఎల్‌సీని కలుస్తామని ఏఐటీయూసీ నేత సీతారామయ్య పేర్కొన్నారు.

రక్షణ కమిటీ సమావేశాల్లో ప్రాతినిధ్యం కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న రియాజ్ అహ్మద్

శ్రీరాంపూర్, జూన్ 9: రక్షణకమిటీ సమావేశాల్లో ప్రాతినిధ్యం కల్పించాలని హెచ్ఎంఎస్ రాష్ట్రకార్యదర్శి ఎండీ రియాజ్‌అహ్మద్ పేరొన్నారు. నస్పూర్-శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రక్షణ,ట్రైపార్టీయేట్ సమావేశాల్లో హెచ్ఎంఎస్ యూనియన్‌కు అవకాశం కల్పిస్తే సూచనలు, సలహాలు ఇస్తామన్నారు. సమావేశాల్లో తమకు అవకాశం కల్పించకపోతే కోర్టు తలుపులు తడుతామని హెచ్చరించారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు జక్కుల నారాయణ, కేంద్రకార్యదర్శి గోళ్ల సత్యనారాయణ, ఏరియాఉపాధ్యక్షుడు తిప్పారపు సారయ్య, కార్యదర్శి వీఅనిల్‌రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి దుర్గం లక్ష్మణ్, నాయకులు ప్రదీప్‌రెడ్డి, సాయిక్రిష్ణారెడ్డి, రాజేంద్ర ప్రసాద్, నామాల శ్రీనివాస్, పల్లె క్రాంతి, చెవుల శ్రీనివాస్, సోదారి మల్లిక, పాల్గొన్నారు.

ప్రమాదాలను నివారించాలి: బీఎంఎస్

తరచూ గనుల్లో జరిగే ప్రమాదాలను నివారించాలని బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య కోరారు. ఈ మేరకు ఆయన సింగరేణి డైరెక్టర్(పా) ఎన్‌వీకే‌శ్రీనివాస్‌కు వినతిపత్రం అందించారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు ప్రమాదాలు జరిగినప్పుడు ఏమాత్రం స్పందించడం లేదన్నారు. ఈ విషయంలో ఆ రెండు యూనియన్లు ఫెయిల్ అయ్యాయని ఆరోపించారు. తమ యూనియన్‌కు రక్షణ కమిటీలో అవకాశం కల్పిస్తే రక్షణతో ఎలా ఉత్పత్తి సాధించవచ్చో సూచనలు కల్పిస్తామని వివరించారు. కార్యక్రమంలో వై సారంగపాణి, ఆకుల హరిచరణ్, పల్లె శ్రీనివాస్, సంగాని సాంబయ్య, పోతరాజు భాస్కర్, మేడ రామ్మూర్తి, లింగయ్య, మొగిలి, రోహిత్ బాబా, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల సాధనకు కృషి చేయాలి

మందమర్రిటౌన్, జూన్ 9: గనులు, డిపార్టుమెంట్లలో కార్మికుల సమస్యల సాధనకు నాయకులు కృషి చేయాలని, వారి పరిధిలో పరిష్కారం కాని సమస్యలను తమ దృష్టికి తేవాలని ఏఐటీయూసీ బ్రాంచ్‌కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, ఏరియా కార్యదర్శి సుదర్శన్ తెలిపారు. ఆదివారం రాత్రి స్థానిక యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన కేకే ఓసీపీ పిట్ కమిటీ నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. కేకే ఓసీపీపై ఉద్యోగులకు తాగునీటి ఇబ్బందులు ఉన్నాయని, యాజమాన్యంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామన్నారు. త్వరలోనే సమస్యలను జీఎం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు కంది శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవ్య

కుటుంబ కదంబం

పెళ్లి తరువాత చాలామంది మహిళలు ఇళ్లకే పరిమితమై పోతారు. **జ్యోతి శ్రీవాస్తవ** పరిస్థితీ అదే. ఇంజనీరింగ్ చదివి... రాకెట్లు డిజైన్ చేసిన ఆమె కెరీర్... వివాహం అయ్యాక అమాంతం ఆగిపోయింది. కానీ బిడ్డ పుట్టాక... ఆమె ఆలోచనే మారిపోయింది. ఒక తల్లిగా గడించిన అనుభవాన్ని... ఫుడ్ బ్రాండ్‌గా మార్చి... పారిశ్రామికవేత్తగా సరికొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు. నేడు ఎందరో తల్లులకు అవగాహన కల్పిస్తున్నారు.



ఆ తల్లులకు వందనం

"అశోక విశ్వవిద్యాలయం ప్రచురించిన ఒక నివేదిక ప్రకారం... 73 శాతం మంది భారతీయ మహిళలు మొదటి బిడ్డ పుట్టాక ఉద్యోగం వదిలేస్తున్నారట. ఆ నివేదిక చదివాక ఆశ్చర్యం అనిపించింది. ఇల్లు, పిల్లలు, బాధ్యతలంటూ ఆడవారు తమ కెరీర్ గురించి ఆలోచించడంలేదు. వెనక్కి తిరిగి చూసుకొంటే... నా పరిస్థితీ అదే. మా స్వస్థలం ఉత్తరప్రదేశ్‌లోని మీరట్. కెమికల్ ఇంజనీరింగ్‌లో ఎంటెక్ చేశాను. వెంటనే ఉద్యోగం వచ్చింది. వృత్తిలో భాగంగా భారత సైన్యం కోసం రాకెట్లు డిజైనింగ్ చేశాను. అది నాకు ఎంతో ఇష్టమైన కొలువు. దాని కోసం నానోటెక్నాలజీ, రాకెట్ ప్రొపెల్లెంట్స్‌లో స్పెషలైజేషన్ చేశాను. అయితే అక్కడ విపరీతమైన పని. క్షణం తీరిక దొరికేది కాదు. జీతం మాత్రం చాలా తక్కువ. పనికి... జీతానికి పొంతన లేదు. దాంతో రెండున్నరేళ్ల తరువాత, అంటే 2018లో ఉద్యోగం వదిలేశాను. అనంతరం ఫ్రీలాన్సర్‌గా కొన్ని వాయుసేన ప్రాజెక్ట్స్‌కు పని చేశాను. ఎందుకో అది కూడా నాకు సంతృప్తినివ్వలేదు. అదే సమయంలో నాకు పెళ్లయింది. కొన్నాళ్లు ప్రాజెక్ట్స్ కొనసాగించాను.

అనుభవం నుంచి...

ఏడాది తరువాత నేను గర్భవతిని అయ్యాను. అప్పుడు మొదలయ్యాయి నా కష్టాలు. పుట్టబోయే బిడ్డ కోసమే కాదు... నా గురించి కూడా నేను శ్రద్ధ తీసుకోవాలి కదా. అందుకే ప్రాజెక్ట్స్ అన్నీ పక్కన పెట్టేశాను. బాబు పుట్టాడు. తల్లి పాలు పట్టే విషయంలో సమస్యలు ఎదురయ్యాయి. ఆ తరువాత వాడికి అందించే ఆహారం విషయంలోనూ అయోమయం. ఒక తల్లిగా పిల్లాడికి బలవర్ధకమైన ఆహారం ఇవ్వాలనేది నా తపన. చిరుధాన్యాల్లో అయితే పోషకాలు పుష్కలంగా ఉంటాయని, కొన్ని రోగాలను నయం చేసే శక్తి కూడా వాటిల్లో ఉందని అర్థమైంది. తల్లి పాలలోని గుణాలు ఇందులోనూ ఉన్నాయి. మిల్లెట్స్ పిల్లల ఎదుగుదలను గణనీయంగా పెంచుతాయని పలు నివేదికలు పేర్కొన్నాయి. వీటన్నటి నేపథ్యంలో దీనిపై మరింత లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందనిపించింది.

ప్రత్యేక కోర్సులు చదివి...

బిడ్డ పోషణకు సంబంధించి పూర్తి అవగాహన కావాలి. అందు కోసం యునిసెఫ్ 'ఐవైసీఎఫ్' (ఇన్‌ఫ్యాంట్ అండ్ యంగ్ చైల్డ్ ఫీడింగ్) కోర్సు చదివాను. దాంతోపాటే 'చైల్డ్ అండ్ మెటర్నల్ న్యూట్రిషన్' సర్టిఫికెట్ కోర్సు పూర్తి చేశాను. ఆ తరువాత నాలాంటి తల్లులకు పిల్లల ఆరోగ్యం, పోషకాహారం గురించి అవగాహన కల్పించేందుకు ఇన్‌స్టాగ్రామ్‌లో 'లిటిల్ చెర్రీ మామ్' పేరుతో పేజీ ఒకటి తెరిచాను. కెమికల్ ఇంజనీరింగ్ చదివిన నాకు ఫుడ్ ప్రాసెసింగ్ మీద అవగాహన ఉంది. భారీ ప్రాజెక్టులకు పని చేసిన అనుభవం ఉంది. అందుకే ఎవరో తెలిసీ తెలియక అన్న మాటలు నేను పట్టించుకోలేదు. నేను అందించే సమాచారం కొందరు చంటి బిడ్డల తల్లులకైనా చేరితే చాలనుకున్నాను.

> ఆరంభంలో కొందరు నన్ను ఎగతాళి చేశారు. హేళనగా మాట్లాడారు. 'ఈమెకేం తెలుసు' అన్నట్టు కొందరు బంధువుల, స్నేహితులు నా మీద జోక్‌లు వేశారు. 'నాడు మంచి ఉద్యోగం వదిలి తప్పు చేశావు' అన్నారు. అవేవీ పట్టించుకోలేదు.



మా అబ్బాయి పేరుతో...

పసి పిల్లల ఎదుగుదలకు సంబంధించి ఆయుర్వేదంలో పేర్కొన్న వివిధ రకాల మూలికల గురించి కూడా చదివాను. వాటి ఔషధ గుణాలకు సంబంధించిన సమాచారం సేకరించి పెట్టుకున్నా. వీటన్నిటినీ క్రోడీకరించి, మిల్లెట్స్‌తో రోజుకు మూడు రకాల వంటలు ప్రయత్నించాను. పోషక విలువలే కాదు, రుచి కూడా ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నా. ఎందుకంటే రుచికరంగా లేకపోతే పిల్లలు ముట్టుకోరు. అలా కొన్ని రెసిపీలు సిద్ధమయ్యాక మా అబ్బాయి పేరుతో చిరుధాన్యాల ఆధారిత 'లిటిల్ చెర్రీ ఫుడ్స్' కంపెనీ ప్రారంభించాను. చిన్నారులకు నాణ్యమైన, పోషక విలువలు ఉన్న, తాజా ఆహారం అందించాలనే లక్ష్యంతో దీన్ని నెలకొల్పాను.

సవాళ్లు ఎదురైనా...

ఒకానొక దశలో ఇక నా వృత్తిగత జీవితం ముగిసిపోయిందని అనుకున్నా. ఆ సమయంలోనే ఇన్‌స్టాలో నేను పెట్టిన పోస్ట్‌లకు క్రమంగా వీక్షకులు పెరిగారు. కొద్ది రోజుల్లోనే ఫాలోవర్స్ సంఖ్య లక్ష దాటింది. అది నాకు నూతనోత్తేజాన్ని ఇచ్చింది. ఆ ఉత్సాహంతోనే కంపెనీ పెట్టాలనే నిర్ణయానికి వచ్చాను. అయితే దానికి డబ్బు ఎక్కడి నుంచి తేవాలి? అది పెద్ద సమస్యగా మారింది. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మావారు నాకు అండగా నిలిచారు. కొంతవరకు ఆర్థిక వనరులు సమకూర్చారు. మిగిలిన పెట్టుబడి కోసం నేను ఆన్‌లైన్‌లో వర్క్‌షాప్స్ నిర్వహించాను. కానీ ఇంకా లోటు. దాంతో బ్యాంకు లోను తీసుకొని వ్యాపారం మొదలుపెట్టాను. సామాజిక మాధ్యమాల ద్వారా వివిధ ప్రాంతాల్లోని నవజాత శిశువుల తల్లులకు చేరువయ్యే ప్రయత్నం చేశాను. తొలి విడత ఉత్పత్తులు మార్కెట్‌లోకి విడుదల చేసే నాటికి మావద్ద యాభై వేల పైచిలుకు తల్లులతో కూడిన అతిపెద్ద సమూహం ఒకటి ఏర్పడింది. ఆ తరువాత నా పని సులువైంది. కష్టానికి ఫలితం దక్కింది. ఏడాది తిరక్కుండానే మా బేబీ ఫుడ్స్‌కు మార్కెట్‌లో మంచి ఆదరణ లభించింది. ఇప్పుడు మా టర్నోవర్ కోటి రూపాయలు దాటింది. నేటికీ మిల్లెట్ ఫుడ్ మీద అవగాహన కల్పిస్తున్నాను. వర్క్‌షాప్‌లు నిర్వహిస్తున్నాను. సంపాదన, సంతృప్తి... రెండూ దక్కుతున్నాయి. ఇదంతా అంతమంది తల్లులు నాపై ఉంచిన నమ్మకం. ఆ తల్లులందరికీ నా వందనం."

మార్పు యోధులు...

వారియర్స్ వితవుట్ ఎ కాజ్...

పేదలకు, అణగారిన వర్గాలకు ఏదైనా మేలు చేద్దామనే తపనతో నలుగురు కాలేజీ అమ్మాయిలు ఏర్పాటు చేసిన ఈ ఎన్జీవో.. ఇప్పుడు మూడువందల మందికి పైగా వాలంటీర్లతో... దేశంలోని వివిధ నగరాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. స్పందించే మనసుంటే... సాయం చెయ్యడానికి వయసుతో, ఆర్థిక స్థాయితో సంబంధం లేదని నిరూపిస్తోంది ఈ యువ బృందం.




2020... జన జీవనంలో కొవిడ్ మహమ్మారి రేపిన అల్లకల్లోలాన్ని చూసి చలించిపోయారు అనూష అత్రి, భవానీ సింగ్, ఖుషీ సింగ్, వంశికా మెహతా. ఆ నలుగురు అప్పుడే టీనేజీ దాటిన స్నేహితులు. ఢిల్లీలో చదువుకుంటున్నారు. కనీస అవసరాలు తీరక అల్లాడిపోతున్న ప్రజానీకానికి తమ వంతుగా ఏదైనా చెయ్యాలనుకున్నారు. తమ పాకెట్ మనీని పోగేసి... మాస్కులు, శానిటైజర్లు కొని... మురికివాడల ప్రజలకు పంచిపెట్టారు. ఆ తరువాత నిత్యావసరాలను కూడా అందించారు. ఈ క్రమంలో... ఆ ప్రజల అత్యవసరాలను ప్రత్యక్షంగా గమనించి, అర్థం చేసుకున్నారు. సామాజిక సంక్షేమం కోసం ఒక స్వచ్ఛంద సంస్థను స్థాపించి, రిజిస్టర్ చేశారు. అదే 'వారియర్స్ వితవుట్ ఎ కాజ్'. "ఒక మార్పు తేవడానికి మనం దోహద పడడం వెనుక ఎలాంటి కారణం ఉండవలసిన అవసరం లేదనేది మా ఉద్దేశం. తోటివారి కష్టాలకు స్పందించి, వారికి సాయం చేసే సున్నితత్వం సమాజంలో పెరగాలి. ఆ దిశగా చైతన్యాన్ని వ్యాప్తి చెయ్యాలని, దీర్ఘకాలంలో... పేద వర్గాలను వాళ్ళ కాళ్ళమీద వాళ్ళు నిలబడేలా చెయ్యాలని అనుకున్నాం. మురికివాడల్లో మా ప్రయత్నాన్ని ప్రారంభించాం" అని వివరించారు ఆ ఫ్రెండ్స్. కేవలం ఏదో ఒక అంశానికే పరిమితం కాకుండా... వైద్య శిబిరాల ఏర్పాటు, ఎడ్యుకేషన్ వర్క్‌షాపుల నిర్వహణ, శానిటరీ ప్యాడ్స్, ఆహారం, దుస్తులు, స్టేషనరీ, పుస్తకాల్లాంటివాటి పంపిణీతో సహా... విస్తృతమైన కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు.

ప్రజల భాగస్వామ్యంతో...

"అవసరాలు తీర్చడం, ఆసరాగా నిలబడడం, విద్యకు, ఉపాధికి సహకారం అందించడం... ఇవీ మా ప్రాధాన్యాలు. అదే సమయంలో మౌలిక సదుపాయాలను, ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తున్నాం. విద్యుత్, పారిశుధ్య సదుపాయాలను అందుబాటులోకి తేవడం కూడా దీనిలో భాగం. మొత్తంగా వారి జీవన నాణ్యతను పెంచడానికి దోహదం చేస్తున్నాం" అని వారు చెబుతున్నారు. మురికివాడల్లో పిల్లలకు పాఠాలు చెప్పడం, ఆర్థిక విషయాలపై అవగాహన కల్పించడంతోపాటు ఢిల్లీలోని సిఆర్‌ఆర్ఐ మురికివాడలో కుట్లు, అల్లికలు లాంటి విషయాల్లో దాదాపు ముప్పై మంది మహిళలకు ఈ ఎన్జీవో శిక్షణనిచ్చి.. ఉత్పత్తులు తయారు చేయిస్తోంది. వాటిని మార్కెట్లలో, ఎగ్జిబిషన్లలో విక్రయించి... ఆ మహిళలకు శాశ్వతమైన ఉపాధి కలిగేలా చర్యలు తీసుకుంది. వీధి వర్తకులకు, చిన్న బండ్ల మీద సరుకులు అమ్ముకొనేవారికి ఎండ తీవ్రత నుంచి ఊరట కలిగించడానికి... కిందటి ఏడాది ఈ ఫ్రెండ్స్ ప్రారంభించిన 'బీట్ ది హీట్' కార్యక్రమానికి మంచి స్పందన వచ్చింది. దాన్ని ఈ ఏడాది కూడా కొనసాగిస్తున్నారు. దీనిలో భాగంగా... పెద్ద గొడుగులు, టోపీలు, శీతల పానీయాలు, నీరు పంపిణీ చేస్తున్నారు. "వివిధ ప్రాంతాల్లో యాభైవేల మందికి వాటిని అందజేశాం. ఈ ఏడాది ఇప్పటికే అయిదు వేలమందికి పైగా ప్రయోజనం పొందారు. మరెంతో మందికి మా సేవలు అందించాల్సి ఉంది. దీనిలో ప్రజలను కూడా భాగస్వాముల్ని చేస్తున్నాం" అని చెబుతున్న 'వారియర్స్' ద్వారా గత మూడేళ్ళలో వివిధ సాయాలు అందుకున్నవారి సంఖ్య నాలుగు లక్షలకి పైనే.

నవ్య | చిత్రజ్యోతి

ఈ పుట్టిన రోజు ఎంతో ప్రత్యేకం



వెండి తెరపై 'సమరసింహ'మైన బాలకృష్ణ విశ్వరూపం చూసి అభిమానులు ఏనాడో తరించి పోయారు. ఆ హోరులో బాక్సాఫీస్ వసూళ్ల పండగ చేసుకుంది. ఆ తాకిడికి రికార్డులు దాసోహం అయ్యాయి.. బాలయ్య చేతిలోని ఆయుధమే కాదు కంటి చూపు, మాట కూడా పదునే... అందుకే ఈ నట 'సింహా'నికి జనం నీరాజనాలు పట్టారు. రాజకీయాల్లోకి అడుగు పెడితే అక్కడ కూడా ఆయన్ని ఘనంగా ఆదరించారు. మూడో సారి కూడా ఆయన్ని శాసన సభ్యుడిగా గెలిపించి హ్యాట్రిక్ వీరునిగా నిలబెట్టారు. ఒక సినీ హీరో ఇలా వరుసగా మూడు సార్లు అసెంబ్లీకి ఎన్నిక కావడం చరిత్రలో ఇదే ప్రథమం. అంతకు ముందు ఎన్టీఆర్‌కు ఇటువంటి రికార్డ్ ఉన్నా ఆయన సినిమాల నుంచి రాజకీయ రంగంలోకి వెళ్లిన తర్వాత ఆ ఘనత సాధించారు. కానీ సినీ రంగంలో ఉంటూనే రాజకీయ రంగంలో కూడా రికార్డులు క్రియేట్ చేసిన ఏకైక హీరో బాలయ్యే. శాసన సభ్యుడిగా హ్యాట్రిక్ విజయం సాధించిన నేపథ్యంలో వస్తున్న పుట్టిన రోజు (జూన్ 10) కావడంతో ఈ రోజు చాలా ప్రత్యేకతను సంతరించుకుంది.



తండ్రి ఎన్టీఆర్ దర్శకత్వంలో 'తాతమ్మ కల' (1974) చిత్రంతో ప్రారంభమైన బాలకృష్ణ చలన చిత్ర యాత్ర ఇంకా నిర్విఘ్నంగా, నిరాటంకంగా కొనసాగుతూనే ఉంది. ఆయనతో నటన ప్రారంభించిన హీరోలు, తర్వాత వచ్చిన వారూ మధ్య మధ్యలో గ్యాప్ తీసుకున్నా బాలయ్య మాత్రం ఆగిపోలేదు, అలసిపోలేదు. ఈ ఐదు దశాబ్దాల నట జీవితంలో భారీ విజయాలే కాదు..కొన్ని అపజయాలు కూడా ఉన్నాయి.. అపజయానికి కుంగిపోలేదు. విజయానికి దగ్గర దారులు వెదుకుతూ రాజీ పడలేదు.

భారతీయ నట వారసుల్లో నందమూరి బాలకృష్ణ ప్రత్యేకత వేరు.. తన సమకాలిక హీరోలు సాంఘిక చిత్రాలకే పరిమితం కాగా పౌరాణిక, జానపద, చారిత్రక, సైన్స్ ఫిక్షన్ చిత్రాల్లో సైతం బాలకృష్ణ నటించి తండ్రి ఎన్టీఆర్‌కు తగ్గ తనయుడిగా పేరు తెచ్చుకున్నారు. తెలుగు భాష పట్ల బాలకృష్ణకు ఎంతో గౌరవం. స్వచ్ఛమైన ఉచ్చారణతో, తెలుగుతనం ఉట్టిపడే పదాలతో ఆయన డైలాగులు చెప్పే తీరు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. అలాగే ఈ నందమూరి అందగాడు ముఖ కవళికల్లో, అనర్గళంగా సాగే మాటల్లో పౌరుషం శివమెత్తి నాట్యం చేస్తుంటుంది. అందుకే బాలయ్య డైలాగులు అంటే ఫ్యాన్స్ లో అంత క్రేజ్.. ఇక ఆయన కత్తి పట్టి రంగంలోకి దిగితే యాక్షన్ పంట పండినట్లే. తనకు ఉన్న ఇమేజ్‌కి భిన్నంగా నిజ జీవితంలో బాలకృష్ణ వ్యవహరిస్తుంటారు. నలుగురిలో మామూలుగా కనిపిస్తే హీరోగా తన ఇమేజ్ దెబ్బ తింటుందేమో అనే అభద్రత భావం బాలయ్యలో బొత్తిగా కనిపించదు. తన కారుని తనే డ్రైవ్ చేసుకుంటూ వెళ్ళడం ఆయనకి ఒక సరదా. అలాగే అందరితో జోవియల్‌గా మాట్లాడుతుంటారు.

క్రమశిక్షణ.. ముక్కుసూటి మనస్తత్వం

బాలకృష్ణ తండ్రిలాగే క్రమశిక్షణకు ప్రాణం ఇస్తారు. అలాగే ఆయన నిర్మోహమాటి. ముక్కుసూటి మనస్తత్వం కలవారు. నాన్చుడు వ్యవహారం ఆయనకి నచ్చదు. ఏ విషయమైనా వెంటనే తేల్చేయాల్సిందే. నటన అనేది ఒక ఉద్యోగంగా భావించకుండా ఓ కళగా ఆరాధించే వ్యక్తి కావడం వల్లే ఐదు దశాబ్దాల నుంచి విరామం లేకుండా పనిచేస్తూ ప్రేక్షకుల్ని అలరిస్తున్నారు.

రామోజీ సేవలు అజరామరం



అక్షర యోధుడు రామోజీరావు స్మృతికి నివాళిగా తెలుగు చలనచిత్ర పరిశ్రమ ఆదివారం సంస్మరణ సభ నిర్వహించింది. తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి, తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు సినీ ప్రముఖులు పాల్గొని రామోజీరావు సేవలు అజరామరమని కొనియాడారు. నిర్మాత కేఎస్ రామారావు, చదలవాడ శ్రీనివాసరావు, స్రవంతి రవికిషోర్, రచయిత పరుచూరి గోపాలకృష్ణ, విజయేంద్రప్రసాద్, దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్, టీఎఫ్‌పీసీ అధ్యక్షుడు దామోదర్ ప్రసాద్, సెక్రటరీ ప్రసన్నకుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

Printed and Published by **Koganti Venkata Seshagiri Rao** on behalf of Aamoda Publications Pvt. Ltd.,Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 620/A, Housing Board Area,Near Manair Hanuman Temple, Karimnagar 505 001, Telangana. Editor: **K. Srinivas,** Phone No:9985411279, RNI No: APTEL/2003/09742, **Managing Director : Vemuri Radha Krishna**, Founder : K.L.N. Prasad.


Happy Birthday
నందమూరి
బాలకృష్ణ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
GREEN METRO MOVIES ప్రొడ్యూసర్
బొడ్డు రవిశంకర్‌రావు అధ్యక్షులు
కమ్మవారి సేవా సంఘాల సమాఖ్య తెలంగాణ


నందమూరి వంశాంకురం..
తారకరాముని అంశాంకురం..
నటసింహం.. రాజకీయ రణసింహం..
అన్స్టాపబుల్ అన్న మాటకి అసలైన నిదర్శనం..
ఎవర్ గ్రీన్ అన్న పదానికి నిండైన ప్రతిరూపం..
నిక్కచ్చికీ నిజాయితికి నిలువెత్తు నిజరూపం..
కథానాయకుడి నుంచి మహానాయకుడై
ఎదిగిన విశ్వరూపం..
తెలుగు అక్షరానికున్నంత అందం..
తెలుగు భాషకున్నంత దర్పం..
కలబోసి వెలుగుతున్న తెలుగుతేజం..
సినిమారంగంలో ఉండి
తొలి హాట్రిక్ శాసనసభ్యులు...
నందమూరి బాలకృష్ణ గారికి
జన్మదిన శుభాకాంక్షలు..
- WITH BEST WISHES -
KOMMINENI VENKATESWARA RAO
KANAKADURGA ARTS
B. SUDHAKAR NAIDU
KURNOOL
D. RAKESH CHOUDARY
TIRUPATI


ఈ చిత్రం ముగింపు ఎవ్వరికీ చెప్పవద్దు !
NVR CINEMA
PASSION STUDIOS
think
నా పేరు "మహారాజ"
నేను సెలూన్ షాపు నడుపుతున్నాను
నా "లక్ష్మి" పోయిందని పోలీస్ కేసు పెట్టాను
ఎవరా "లక్ష్మి" తెలుసుకోవాలంటే
తప్పక చూడండి !
విజయ్ సేతుపతి ప్రతిష్ఠాత్మక 50వ చిత్రం
మహారాజ
WRITTEN & DIRECTED BY NITHILAN SAMINATHAN
IN TELUGU & TAMIL
NETFLIX
IN THEATRES JUNE 14TH
ANDHRA PRADESH & TELANGANA RELEASE BY : NVR CINEMA - 79895 67742, 99669 63111


SITHARA ENTERTAINMENTS
SRIKARA STUDIOS PRESENTS
FORTUNE FOUR CINEMAS
TEAM NBK 109
ముచ్చటగా మూడోసారి అత్యంత భారీ మెజారిటీతో
అఖండ విజయం సాధించిన
మా నందమూరి బాలకృష్ణ గారికిశుభాకాంక్షలు